# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | ఆదివారం 1-5-2022 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :28 | సంచిక: 220 | పేజీలు:4 | వెల: రూ.1/-


## భానుడు 122 ఏళ్లలో ఎన్నడూ ఇంత మండలేదట ఇప్పుడే ఇంత ఎండలా?

హైదరాబాద్, ఏప్రిల్ 30:మే , జూన్ కూడా రాలేదు.. అప్పుడే ఎండలు విశ్వరూపం చూపిస్తున్నాయి. ఏప్రిల్ మాసమే మే, జూన్ మాసాలుగా మారిపోయింది. 122 ఏళ్లలో నార్త్ ఇండియాతో పాటు మరి కొన్ని ప్రాంతాలు ఎన్నడూ ఇంత ఎండలను చూడలేదు. అంత ఎండలు కొడుతున్నాయి.

ఏప్రిల్ మాసంలోనే 37.78 డిగ్రీల సెల్సియస్‌కి ఉష్ణోగ్రతలు చేరుకున్నాయంటే పరిస్థితి ఎలా వుందో అర్థం చేసుకోవచ్చు. తక్కువ వర్షపాతం నమోదు కావడం వల్లే ఈ ఇబ్బందులు అని వాతావరణ శాఖ పేర్కొంది.

భారత వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ మహాపాత్ర ఈ విషయాన్ని వెల్లడించారు. మే, జూన్ మాసాలు కూడా రాకమునుపే ఎండలు విజృంభిస్తున్నాయని, మే, జూన్ మాసాల్లాగా ఉష్ణోగ్రతలు మారిపోయాయని అన్నారు. గుజరాత్, రాజస్థాన్, పంజాబ్, హర్యానాలో ఎండలు విపరీతంగా వున్నాయని, మే మాసంలో కూడా ఇలాగే కొనసాగుతాయని ఆయన వెల్లడించారు.

ఇక దేశ వ్యాప్తంగా సగటు వర్షపాతం సాధారణం కంటే ఎక్కువగానే నమోదయ్యే అవకాశాలున్నాయని ఆయన వెల్లడించారు. అయితే వాయువ్య, ఈశాన్య రాష్ట్రాల్లో మాత్రం తక్కువ వర్షపాతం నమోదయ్యే ఛాన్స్ ఉందన్నారు.

## పరిపాలనకు న్యాయవ్యవస్థ అడ్డురాదు: సీజేఐ ఎన్వీ రమణ



న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, హైకోర్టు చీఫ్ జస్టిస్‌లతో ఇవాళ ఢిల్లీలో సంయుక్త సమావేశాన్ని నిర్వహించారు. ఆ కార్యక్రమంలో భారత ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ విధుల నిర్వహణలో లక్ష్మణ రేఖను గుర్తుంచుకుని పనిచేయాలని ఆయన సూచించారు. ఒకవేళ అన్నీ చట్టంలోబడే జరిగితే, అప్పుడు పరిపాలనా వ్యవస్థకు న్యాయవ్యవస్థ అడ్డురాదు అని ఎన్వీ రమణ అన్నారు. మున్సిపాల్టీలు, గ్రామ పంచాయితీలు సక్రమంగా డ్యూటీ నిర్వహిస్తే, పోలీసులు సరైన రీతిలో విచారణలు చేపడితే, అక్రమ కస్టడీ మరణాలను నిరోధిస్తే, అప్పుడు ప్రజలు కోర్టులకు వెళ్లాల్సిన అవసరం ఉండదని సీజే రమణ తెలిపారు.

కోర్టులు ఇస్తున్న తీర్పును అనేక ఏండ్ల నుంచి ప్రభుత్వాలు అమలు చేయడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి హాని కలిగించే అంశాలపై కోర్టులు ఎన్ని తీర్పులు ఇచ్చినా.. కావాలనే ఆ తీర్పు అమలులో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ఆరోపించారు. విధాన నిర్ణయాలు తమ పరిధిలోకి రావని, కానీ ఎవరైనా వ్యక్తి తమ వద్దకు ఫిర్యాదుతో వస్తే, ఆ వ్యక్తిని కోర్టు తిరస్కరించదని ఎన్వీ రమణ తెలిపారు. ప్రజల ఆశయాలను, ఆందోళనలను అర్థం చేసుకుని, వాటినిపై సుదీర్ఘంగా చర్చించిన తర్వాత చట్టాలను చేయాలన్నారు. అధికారుల నిర్లక్ష్యం సహించేది లేదన్నారు. ప్రజా ప్రయోజన వాజ్యాలను.. వ్యక్తిగత వాజ్యాలుగా వాడుతున్నట్లు ఆరోపించారు. రాజకీయ, కార్పొరేట్ ప్రత్యర్థులను టార్గెట్ చేసేందుకు పిల్స్ వేస్తున్నారని రమణ విమర్శించారు.

## విద్యార్థులను చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రోత్సహించాలి: మంత్రి తలసాని

హైదరాబాద్, ఏప్రిల్ 30:విద్యార్థులను చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సహించాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ (జీశ్రీజీబజీనితి నాతీతినితిలజీబ ఎజీటజీల) అన్నారు. క్రీడలలో పాల్గొనడం వలన మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందడమే కాకుండా ఆరోగ్యపరంగా ఎంతో దృఢంగా తయారవుతారని చెప్పారు. హైదరాబాద్ వెస్ట్ మారేడ్‌పల్లిలో ఉచిత వేసవి శిక్షణా శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేలా అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తుందని చెప్పారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున విద్యార్థులకు శిక్షణ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

తెలంగాణ నుంచి అనేకమంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలలో తమ ప్రతిభను చాటి ఎంతో గుర్తింపు తెచ్చుకున్నారని చెప్పారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో ప్రతిభ చాటే విధంగా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.

జీహెచ్ఎంసీ పరిధిలోని మొత్తం ఆరు జోన్లలో 854 సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లను ఏర్పాటు చేశామన్నారు. ఈ క్యాంప్‌లలో అథ్లెటిక్స్, బాల్ బ్యాడ్మింటన్, బాస్కెట్ బాల్, బాక్సింగ్, కరాటే, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, రెజ్లింగ్ వంటి తదితర 44 రకాల క్రీడలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, నెల రోజులపాటు క్యాంప్ కొనసాగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఇవాళ రాత్రి 12.15 నిమిషాలకు సూర్య గ్రహణం.. ఇండియాలో కనిపిస్తుందా?

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: ఇవాళ రాత్రి 12.15 నిమిషాలకు సూర్య గ్రహణం పట్టనున్నది. భారత కాలమానం ప్రకారం.. శనివారం రాత్రి అంటే.. ఆదివారం ఆ గ్రహణం కనిపించనున్నది. అంటార్కిటికా, దక్షిణ అమెరికా, పసిఫిక్, అట్లాంటిక్ సముద్ర తీరాల్లో ఈ గ్రహణాన్ని వీక్షించవచ్చు. చిలీ, అర్జెంటీనా, ఉరుగ్వే, పరాగ్వే, బొలివియా, పెరూ, బ్రెజిల్ దేశాల్లో గ్రహణాన్ని ప్రత్యక్షంగా వీక్షించవచ్చు. బ్యూనస్ ఏరిస్, ఫాల్క్‌లాండ్, మచు పిచు బేస్, మాంటివిడో, శాంటియాగో పట్టణాల నుంచి సూర్య గ్రహణాన్ని వీక్షించవచ్చు అని నాసా శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ ఏడాది రెండు పాక్షిక సూర్య గ్రహణాలు ఉన్నాయి. దాంట్లో ఇవాళ్టిది మొదటిది. రెండవది ఈ ఏడాది అక్టోబర్ 25వ తేదీన కనిపించనున్నది. అయితే ఇవాళ రాత్రి జరిగే సూర్య గ్రహణం ఇండియాలో కనిపించదు. కానీ ఆన్‌లైన్‌లో ఆ గ్రహణాన్ని వీక్షించవచ్చు. శనివారం సంభవించే సూర్య గ్రహణాన్ని బ్లాక్‌మూన్‌గా కూడా పిలుస్తున్నారు.

### చరిత్రలో నేటినిజం

కం॥ 'కాశీనాథుని' కులమున
రాశీకృత జ్ఞానమైన శనకుయ మూర్తిన్
దేశోద్ధారకు నిన్ - సా
గేశుని పూజించి, ఆంధ్ర కీర్తిని బడసెన్ !!

(మే 1 కాశీనాథుని నాగేశ్వరరావు జయంతి...)

-రాధశ్రీ
సెల్: 9494481210

## తెలంగాణను తలసేమియా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం : మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, ఏప్రిల్ 30:తలసేమియా వ్యాధి బారిన పడిన పిల్లలను చూస్తుంటే బాధ కలుగుతుందని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఆరోగ్య శ్రీ కింద అలాంటి పిల్లలందరికీ ఉచిత వైద్యం అందిస్తున్నామని తెలిపారు.

తలసేమియా, సికిల్ సెల్ సోసైటీ ఆధ్వర్యంలో కమలా హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సదస్సుకు మంత్రి హరీశ్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.

తెలంగాణలో కమలా సోసైటీ తలసేమియా రోగులకు మంచి సేవ అందిస్తోందని హరీశ్‌రావు ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఉస్మానియా, నీలోఫర్, గాంధీ ఆసుపత్రుల్లో తలసేమియా రోగులకు చికిత్స అందిస్తోందన్నారు. బ్లడ్ బ్యాంకులు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ఆదిలాబాద్, ఖమ్మం వంటి ప్రాంతాల్లో ఈ వ్యాధి ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోందన్నారు. కమలా సొసైటీకి ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందన్నారు. రెడ్ క్రాస్ సోసేటీ, కమలాసోసైటీ వంటి సంస్థలతో మరో మారు ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి ఇంకా తలసేమియా అరికట్టడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో చర్చిద్దామని హరీశ్‌రావు పేర్కొన్నారు. తలసేమియా వ్యాధి నివారణపై దృష్టి సారించాలన్నారు. తెలంగాణ తలసేమియా రహిత రాష్ట్రంగా, దేశంలో తలసేమియా కేసులు లేని తొలి రాష్ట్రంగా నిలిపేందుకు కృషి చేస్తాం. ఈ వ్యాధి నివారణకు మా వంతు కృషి చేస్తామని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

## ఈ ఏడాది నుంచే 8వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో బోధన - మంత్రి సబితా ఇంద్రారెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 30:మన ఊరు -మన బడి పురోగతిపై సమావేశంలో చర్చించామన్నారు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు-మన బడి అమలు తీరుపై మంత్రివర్గ ఉపసంఘం భేటీ అయింది. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రి కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల, డిజిటల్ విద్య, ఇంగ్లిష్ మీడియంలో బోధన, సంబంధిత అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశం ముగిసిన అనంతరం మంత్రి సబితా ఇంద్రారెడ్డి మీడియాతో మాట్లాడారు. . మొదటి దశలో 50 శాతం పాఠశాలలకు నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ పాఠశాలల్లో జూన్ 12వ తేదీ నాటికి పనులు పూర్తి చేయాలని, ఆ బాధ్యతలను కలెక్టర్లు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఏడాది నుంచే 8వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో బోధన చేపడుతామన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చినట్లు మంత్రి స్పష్టం చేశారు.

## బాలసాహిత్యంలో అక్షర విప్లవాలు: జూలూరు గౌరీశంకర్

హైదరాబాద్, ఏప్రిల్ 30: తెలుగు బాల సాహిత్యంలో అక్షర విప్లవాలకు తెలంగాణ నేల భూమికగా నిలవడం గర్వించదగినదని తెలంగాణ సాహిత్యం అకాడమీ ఛైర్మన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు సాహిత్య అకాడమీ కార్యాలయంలో శనివారం గద్వాల కిరణ్ కుమారి రాసిన 'చంద్ర కిరణాలు' అన్న బాల గేయాల పుస్తకాన్ని జూలూరు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలలలోస'జనను తట్టిలేపేందుకు బాల సాహిత్యం ఎంతో దోహదపడుతుందన్నారు.

తెలంగాణలో గత కొన్ని సంవత్సరాలుగా బాల సాహిత్య రచనలు విరివిగా వస్తున్నాయని, ముఖ్యంగా బాలలే బాలసాహిత్యాన్ని రాయటం పెనుమార్పుగా చెప్పాలని ఆయన పేర్కొన్నారు.

కథారచయిత్రి, గజల్ గాయని, కవయిత్రి అయిన గద్వాల కిరణ్ కుమారి చంద్రకిరణాలులో బాలగేయాలను పిల్లల మనస్సులను హత్తుకునేలా వర్ణిస్తూ గొప్పగా రాసారని జూలూరు విశ్లేషించారు. కాళోజీ అవార్డు గ్రహీత ప్రముఖ కవి అమ్మంగా వేణుగోపాల్ మాట్లాడుతూ ఒకనాటి చందమామ పత్రికలో వచ్చిన కథలు ఆ తరంలో ఎంతో ప్రభావం చూపించాయని తెలిపారు. ప్రముఖ రచయిత్రి కొల్లాపురం విమల మాట్లాడుతూ ప్రక'తిలోని పశువులు, పక్షులు, చెట్టు, పూలు వంటి సౌందర్య భరితమైన అనేక విషయాలను హ'ద్యంగా గేయాలలో రచించారని వివరించారు. ఈ పుస్తకావిష్కరణ సభకు ప్రముఖ రచయిత్రి గోగు శ్యామల అధ్యక్షత వహించగా ప్రముఖ కవులు, రచయితలు, కాంచనల్లి, జగన్ రెడ్డి, కెపి అశోక్ కుమార్, వాసరచెట్ల జయంతి, షహనాజ్, తాయమ్మ, కరుణ తదితరులు పాల్గొన్నారు.

## మేం అడ్డుకుంటే బీజేపీ నేతలు ఎక్కడా తిరగలేరు.. బాల్క సుమన్ హెచ్చరిక

హైదరాబాద్, ఏప్రిల్ 30:తెలంగాణ బీజేపీ నేతలపై ప్రభుత్వ విప్ బాల్క సుమన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. టీఆర్ఎస్ఎల్పీలో ఎమ్మెల్యే సోముల భగత్‌తో కలిసి బాల్క సుమన్ మీడియాతో మాట్లాడారు. మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రసంగాన్ని అడ్డుకోవడం సరికాదన్నారు. అడ్డుకోవడమే మీ పని అయితే కిషన్ రెడ్డి తెలంగాణలో తిరగలేడు. బండి సంజయ్ పాదయాత్ర చేయలేడని హెచ్చరించారు. బీజేపీ నేతలది ఓర్వలేని తనమని మండిపడ్డారు. బండి సంజయ్‌ది పాదయాత్ర కాదు.. పాపాలను కడుక్కునే యాత్ర అని విమర్శించారు. తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు తగ్గాయని తెలిపారు. అన్ని రంగాలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. మోదీ అసమర్థత వల్ల దేశంలో కరెంట్ కోతలు ఏర్పడ్డాయన్నారు.

జగ్గారెడ్డి ఒళ్లు దగ్గర పెట్టుకోవాలి..

జగ్గారెడ్డి తనపై వ్యక్తిగత విమర్శలు చేయడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని బాల్క సుమన్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో జగ్గారెడ్డి ఎక్కడున్నారు? అని ప్రశ్నించారు. తెలంగాణ ద్రోహులకు జగ్గారెడ్డి కొమ్ము కాశారని ధ్వజమెత్తారు. ఉద్యమపార్టీకి ద్రోహం చేసిన చరిత్ర జగ్గారెడ్డిది అని సుమన్ నిప్పులు చెరిగారు. జగ్గారెడ్డి ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని సూచించారు.

రాహుల్ క్షమాపణలు చెప్పాలి..

ఓయూకు వచ్చే ముందు తెలంగాణ ప్రజలకు రాహుల్ క్షమాపణలు చెప్పాలని సుమన్ డిమాండ్ చేశారు. రాజకీయ పబ్బం గడుపుకునేందుకు రాహుల్ పర్యటన అని పేర్కొన్నారు. తెలంగాణకు రాహుల్ గాంధీ వచ్చి చేసేదేమీ లేదని చెప్పారు. సొంత రాష్ట్రంలో రాహుల్ తన పార్టీని గెలిపించుకోలేదని సుమన్ ధ్వజమెత్తారు.

## నకిలీ విత్తన తయారీ దారులపై ఉక్కుపాదం:మంత్రి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 30:నకిలీ విత్తనాలను విక్రయించడం ద్వారా రైతులను మోసం చేసే తయారీ దారుల పై ఉక్కుపాదం మోపుతామని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. ప్రధానంగా పత్తి, మిరప విత్తనాలలో నకిలీ విత్తన సమస్య ఉన్నదని ఆయన అన్నారు.

తక్కువ ధరకు విత్తనాలు లభిస్తుండడం మూలంగానే రైతులు నకిలీ విత్తనాల వైపు మొగ్గుచూపుతున్నారని ఆయన అన్నారు. వానాకాలం వ్యవసాయ ప్రణాళికలో భాగంగా నకిలీ విత్తనాల అమ్మకాలను అరికట్టేందుకు అన్ని జిల్లాల ఎస్పీలు, డీఏఓ, ఎఓలతో శనివారం ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానంగా సాగులో ఉండే కలుపు సమస్యను ఎదుర్కోవడానికి గడ్డి మందు కొట్టేందుకు అవకాశం ఉండడంతో కలుపుకూళ్లు తగ్గుతున్నాయని రైతులు నకిలీ విత్తనాల వైపు ఆకర్షితులవుతున్నారని అన్నారు.

గడ్డి మందు గ్లైఫో సెట్ అమ్మకాలపై వ్యవసాయ అధికారులు నిఘాపెట్టాలని చెప్పారు.లైసెన్స్ లేకుండా విత్తనాలు అమ్మినా, కాలంతీరిన విత్తనాలను అమ్మినా కఠినచర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ైతులు తక్కువ ధరకు వస్తున్నాయన్న ఉద్దేశంతో నకిలీ విత్తనాలను కొనవద్దని మంత్రి రైతులను కోరారు. ఈ ఏడాది పత్తి సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని, అంతర్జాతీయంగా తెలంగాణ పత్తికి డిమాండ్ ఉన్నదని మంత్రి తెలిపారు గత ఏడాది వర్షాలు వెనకాముందు కావడం, అధికవర్షాల మూలంగా పెద్దఎత్తున సాగు చేయలేకపోయారు.తనిఖీలలో నిబంధనల మేరకే టాన్క్ ఫోర్స్ టీం వ్యవహరించాలన్నారు. తనిఖీలలో అత్యుత్సాహం ప్రదర్శించడం, తనిఖీల పేరుతో భయభ్రాంతులకు గురిచేయడం సరికాదన్నారు.నకిలీ విత్తనాలతో పట్టుబడ్డ వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

నకిలీ విత్తనాల కేసులను విచారించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటుపై అవకాశాలను పరిశీలిస్తున్నామని అన్నారు. చట్టంలోని లొసుగులతో దోషులు తప్పించుకోకుండా వెంటనే శిక్షలు అమలయితే నకిలీ విత్తన తయారీదారులలో మార్పు వస్తుందన్నారు. ఈ సమావేశంలో హోం మంత్రి మహమూద్ అలీ, డీజీపీ మహేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, సీపీలు మహేష్ భగవత్, స్టీఫెన్ రవీంద్ర, ఐజీ నాగిరెడ్డి, ఐజీ డీఎస్ చౌహాన్, అడిషనల్ డీజీ ఇంటలిజెన్స్ అనిల్ కుమార్, ఐజీపీ ఇంటలిజెన్స్ రాజేష్, వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ హన్మంతు, రంగారెడ్డి కలెక్టర్ అమేయ్ కుమార్, సీడ్స్ ఎండీ కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ భాష సామాన్యులకు అర్థమయ్యేలా ఉండాలి: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: న్యాయ భాష సామాన్యులకు అర్థమయ్యేలా ఉండాలని ప్రధాని మోదీ అన్నారు. కోర్టుల్లో న్యాయ వ్యవహారాలన్నీ ఇంగ్లిష్‌లోనే జరుగుతున్నాయని, అలాకాకుండా స్థానిక భాషలకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. స్థానిక భాషలతో సామాన్యులకు న్యాయవ్యవస్థలపై విశ్వాసం పెరుగుతుందనన్నారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరుగుతున్న సీజేలు, సీఎంల సదస్సులో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. ప్రధాన సమస్యల పరిష్కారంలో న్యాయవ్యవస్థ పాత్ర కీలకమైనదని చెప్పారు. న్యాయవ్యవస్థ బలోపేతానికి మరిన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. సామాన్యులకు చట్టంలోని చిక్కులు కూడా తీవ్రమైన అంశమని చెప్పారు.

సుప్రీంకోర్టుతోపాటు హైకోర్టు, జిల్లా కోర్టులు బలోపేతమవ్వాలని ప్రధాని సూచించారు. న్యాయవ్యవస్థలో ఖాళీలను భర్తీ చేస్తున్నామని వెల్లడించారు. అత్యాధునిక సాంకేతికత సాయంతో మరిన్ని సంస్కరణలు రావాలన్నారు. డిజిటల్ ప్రపంచంలో సాంకేతికత ప్రధాన వనరుగా మారిపోయిందని చెప్పారు. సీఎంలు, హైకోర్టు సీజేలు డిజిటల్ ఇండియా ప్రగతిలో కలిసిరావాలని కోరారు.

దేశంలో డిజిటల్ లావాదేవీలు అసంభవమని చెప్పారు. కానీ నేడు దేశంలోని మారుమూల ప్రాంతాల్లో కూడా డిజిటల్ లావాదేవీలు నడుస్తున్నాయని తెలిపారు. ప్రపంచంలోనే అత్యధిక డిజిటల్ లావాదేవీలు భారత్‌లోనే జరుగుతున్నాయన్నారు. న్యాయవ్యవస్థ మౌలిక సదుపాయాలను కూడా డిజిటలైజ్ చేయాలని పేర్కొన్నారు. దేశంలో అసంబద్ధంగా మారిన సుమారు 1800 చట్టాలను గుర్తించామని, వాటిలో 1450 చట్టాలను రద్దుచేశామన్నారు. కానీ రాష్ట్రాలు మాత్రం 75 చట్టాలను మాత్రమే రద్దు చేశాయని వెల్లడించారు.

ఆరేండ్ల తర్వాత హైకోర్టు సీజేలు, సీఎంల సంయుక్త సమావేశం జరుగుతున్నది. ఈ సదస్సులో వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు పాల్గొన్నారు. రాష్ట్రం తరపున మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి హాజరయ్యారు.

## ఎంపీడీఓల సమస్యలపై -మంత్రి ఎర్రబెల్లికి వినతి పత్రం

హైదరాబాద్, ఏప్రిల్ 30:రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఎంపీడీఓల సమస్యల పరిష్కారం కోరుతూ ..రాష్ట్రం ఎంపీడీఓల సంఘం అధ్యక్షుడి నేతృత్వంలో పలువురు ఆ సంఘం బాధ్యులు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ని మినిస్టర్స్ క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వారు ఎంపీడీఓలకు, డిసిఇఓలుగా పదోన్నతులు, డిప్యూటేషన్లు, బదిలీలు, సెలవుల వినియోగం, ఉపాధి హామీ పథకం అమలు వంటి అంశాలపై మంత్రికి వినతి పత్రం అందచేశారు. ఆయా సమస్యలను పరిశీలిస్తామని మంత్రి వారికి తెలిపారు.

## పంట మార్పిడితో అధిక దిగుబడులు : ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి

జయశంకర్ భూపాలపల్లి, ఏప్రిల్ 30: రేగొండ మండల కేంద్రంలో రైతు సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

నీటి వనరులు సమృద్ధిగా ఉండటంతో చిరుధాన్యాలకు సంబంధించిన పంటలను వేయాలని సూచించారు. అదే విధంగా పంట మార్పిడితో అధిక లాభాలు పొందొచ్చన్నారు. రానున్న ఖరీఫ్ సీజన్లో మిర్చి పంటను సాగుచేసే రైతులు ఇక్కడనే మిర్చి నారు మడులు తయారు చేసుకొని మొక్కలను పెంచుకుంటే చీడపీడల కాకుండా వైరస్ బారి నుండి తప్పించుకోవచ్చన్నారు. ఇతర ప్రాంతాల నుండి మిర్చి పంట నారును తేవడం వల్ల వైరస్ అధికమవుతుందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు.

## ప్రభుత్వ స్కూళ్ల అభివృద్ధికి రూ.7 వేల కోట్లు: మంత్రి సబిత

హైదరాబాద్, ఏప్రిల్ 30: విద్యాశాఖపై మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ భేటీ అయింది. ఆ సందర్భంగా మంత్రి సబిత మాట్లాడుతూ..ఈ భేటీలో ప్రభుత్వ స్కూళ్ల అభివృద్ధికి కేసీఆర్ రూ.7 వేల కోట్లు కేటాయించారని చెప్పారు. బడిబాట కార్యక్రమాన్ని జూన్ 10 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రౌండ్ ఉన్న స్కూళ్లకి ప్లేయింగ్ కిట్స్ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. 1 నుంచి 8వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం ప్రారంభిస్తానట్లు చెప్పారు. పేరెంట్స్‌తో మీటింగ్ ఏర్పాటుచేయాలని నిర్ణయించామని మంత్రి సబిత పేర్కొన్నారు.

# పరి'శ్రమ'లకు ఇంధనం శ్రామికుడి స్వేదమే...!

## (01 మే 'అంతర్జాతీయ కార్మిక దినోత్సవం' సందర్భంగా)

ప్రాచీన కాలంలో కార్మిక కర్షక లోకం వసంతోత్సవంగా నిర్వహించుకునే 'మే డే'ను 01 మే రోజున 'అంతర్జాతీయ కార్మిక దినం'గా లేదా 'కార్మిక దినం'గా పాటించిన ఆనవాయితీగా వస్తున్నది. 01 మే 1886న చికాగోలో 3 లక్షల కార్మికులతో జరిగిన శ్రామికలోకపు ప్రతిఘటన ఉద్యమం హింసాత్మకంగా మారడం, అనేక రోజులు కొనసాగడం జరిగింది. 04 మే 1886 రోజున 'హేమార్కెట్ అఫైర్స్' దుర్ఘటన (పోలీస్ కాల్పుల్లో 11 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోతారు) స్మారకార్థం 'మే డే' నిర్వహించుట జరుగుతున్నది.

1889లో పారిస్‌లో జరిగిన అంతర్జాతీయ మార్క్సిస్ట్ సోషలిస్ట్ కాంగ్రేస్ తీర్మానం ప్రకారం కార్మిక దినం నిర్వహించుటకు నిర్ణయించారు. కార్మిక ఉద్యమ ఫలితంగా రోజుకు 12 - 16 గంటల పనికి బదులుగా 8 గంటలు మాత్రమే ఉండాలనే నియమం అమలులోకి వచ్చింది. అమెరికా, జర్మనీ, ఫ్రాన్సు, ఇంగ్లాండ్ దేశాల్లో ప్రారంభమైన మే డే ఉత్సవాలు నేడు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు అనుసరించుట జరిగింది. ప్రతి ఏటా రష్యాలోని మాస్కో రెడ్ స్క్వేర్ కూడలిలో మే డే ఉత్సవాలు పెద్ద ఎత్తున జరుగుతాయి.

భారతదేశంలోని మద్రాస్‌లో 'సింగరవెలార్' నాయకత్వంలో 'హిందుస్థాన్ లేబర్ కిసాన్ పార్టీ' ఆధ్వర్యంలో 01 మే 1923న తొలి సారి ఎర్ర జెండా ఎగరేసి 'మే డే' నిర్వహించారు. ఇండియాలో 01 మే రోజున ప్రభుత్వ సెలవు దినంగా మే డే నిర్వహించుట జరుగుతున్నది. మన దేశంలో మే డే రోజున కార్మిక శ్రామిక వర్గాల సభలు, సమావేశాలు, ఎర్ర జెండాలు చేతబూని కార్మికపు హక్కుల కోసం ర్యాలీలు నిర్వహిస్తూ, అమూల్య సేవలు అందించిన కార్మికులను సన్మానించడం, విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన కార్మికులకు నివాళులు అర్పించడం ఆనవాయితీగా వస్తున్నది. మన దేశంలో 'మే డే' ఉత్సవాలను హిందీలో 'కామ్గర్ దిన్' లేదా 'శ్రామిక్ దివస్', మరాటీలో 'కామ్గర్ దివస్', తమిళంలో 'ఉజైపలార్ దినం'గా నిర్వహిస్తారు. 01 మే 1960 రోజున బొంబాయ్ రాష్ట్రం భాషా ప్రాతిపదికగా విభజింపబడి మహారాష్ట్ర, గుజరాత్‌లు ఏర్పడ్డాయి. దీనికి గుర్తుగా 01 మే రోజున 'మహారాష్ట్ర డే', 'గుజరాత్ డే'లను ఘనంగా నిర్వహిస్తారు.

ప్రపంచదేశాలన్నీ మే డే ఉత్సవాలను వేరు వేరు రోజుల్లో ఘనంగా తమదైన రీతిలో నిర్వహిస్తుంటాయి. వివిధ దేశాలు 'మే డే' ఉత్సవాలను విలక్షణంగా, వైవిధ్య భరితంగా నిర్వహిస్తారు. కొన్ని ప్రాంతాల్లో మే డే రోజు ఉదయం కురిసే మంచుతో ముఖం కడుక్కవడం జరుగుతుంది. బ్రిటన్‌లో వసంత రుతు ఆగమన ఉత్సవంగా మే డే జరుపుకుంటారు. మే డే రోజు ఉదయం వేళలో పిల్లలను పాదరక్షలు లేకుండా నడిపించడం అనే సాంప్రదాయం కూడా ఉన్నది. చెట్ల కొమ్మలకు పలు వర్ణాల రిబ్బన్స్, పుష్పాలను అలంకరిస్తారు. కొన్ని దేశాల్లో టర్నిప్ మె?క్కలను నాటడం, చేపలు పట్టడం, తేనెటీగల పెంపకం దారులు తేనెటీగలను కదిలిస్తారు.

శ్రామిక లోకం కండలు పిండి చేస్తేనే, మనందరికీ ఆధునిక జీవితం సులభతరం అవుతున్నదని మరువరాదు. గత రెండు ఏండ్లుగా ప్రపంచవ్యాప్తంగా కమ్మిన కరోనా చీకట్లలో అన్ని వర్గాల ప్రజలు నలుగుతూనే ఉన్నారు.

లాక్‌డౌన్, కర్ఫ్యూ, పలు ఆంక్షల నడుమ బడుగులు, శ్రామికవర్గాలు, కార్మిక సమాజపు పూట గడవడం గగనం అయ్యింది. మహానగరాల్లోని వలసదారులు తమ పాదాలను మండు వేసవి నిప్పుల మీద మోపుతూ తమ ఊళ్ళకు కన్నీళ్లను దిగమింగుతూ పయనం కావడం, నరకయాతన పడడం మనమింకా మరిచి పోలేదు. కార్మిక కర్షక శ్రామిక లోకం పని దొరక్క, కరోనా క్రమశిక్షణ పాటిస్తూ కుటుంబాలను పోషించడం కష్టం అయ్యింది. కోవిడ్-19 దుష్ప్రభావం అన్ని వర్గాల ప్రజలపై పడినప్పటికీ కార్మిక శ్రామిక లోకపు ధీనులపై అధికంగా పడింది.

ప్రపంచంలో ఏ మూలన ఏ దుర్ఘటన జరిగినా తొలి దెబ్బ మాత్రం పేద బడుగు బలహీన వర్గాల బతుకుల మీద మాత్రమే పడడం జరుతున్నది. కార్మికులు లేనిదే ప్రగతిరథం సాగదు, పరిశ్రమలు కదలవు. పరి'శ్రమ'లోనే శ్రామికుడి 'శ్రమ' దాగి ఉన్నది.

దేశ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అభివృద్ధి మె?త్తం కార్మికుల కండరాల మీదనే ఆధారపడి ఉంటుంది. శ్రామిక వర్గాలే వ్యవసాయ, పారిశ్రామిక పురోగతికి పుణాదులుగా నిలబడి చేమటోడ్చుతారు. శ్రామికలోకం చల్లగా ఉంటేనే సమాజం సర్వతోముఖాభివృద్ధి చెందినట్లుగా ప్రమాణీకరించాలి. దేశ ప్రతిరథానికి కార్మికులే చక్రాలు, శ్రామికుల చెమట చుక్కలే ఇంధనాలుగా నిలుస్తున్నాయి. దేశాభివృద్ధిలో కార్మిక, కర్షక, శ్రామిక వర్గాల కృషి అనన్యసామాన్యం. కార్మిక, కార్షక, శ్రామిక లోకాన్ని కళ్ళల్లో పెట్టుకొని చూసుకుంటూ, వారి కళ్ళల్లో ఆనంద భాష్పాలను ఆవిష్కరిద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# కేటీఆర్ అన్నది ఏపీని కాదు.. లోకేష్ వక్రీకరించారన్న మంత్రి రోజా

అమరావతి, ఏప్రిల్ 30:పక్క రాష్ట్రంలో అభివృద్ధి లేదంటూ తెలంగాణ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు ఏపీలో రాజకీయల్లో హాట్ టాపిక్ గా మారాయి. కేటీఆర్ వ్యాఖ్యలపై ఏపీ మంత్రులు మండిపడుతున్నారు. అయితే, తాజాగా కేటీఆర్ వ్యాఖ్యలపై ఏపీ మంత్రి రోజా స్పందించారు. కేటీఆర్ ఏపీని అనలేదు..లోకేష్ కావాలనే వక్రీకరించారని మంత్రి రోజా ఆరోపించారు. కేటీఆర్ ప్రక్క రాష్ట్రాలు అన్నారు గాని, ఆంధ్రప్రదేశ్ అని అనలేదని క్లారిటీ ఇచ్చారు. అయితే, కేటీఆర్ వ్యాఖ్యలను కావాలనే టీడీపీ, ఎల్లో మీడియా తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో జరుగుతున్న బురదజల్లుడు కార్యక్రమాలన్నింటి వెనుక టీడీపీ వుందని రోజా ఆరోపించారు.

# కాంగ్రెస్‌కు షాక్.. ఓయూలో రాహుల్ సభకు అనుమతి నిరాకరణ

హైదరాబాద్, ఏప్రిల్ 30:తెలంగాణ పర్యటనకు రానున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ నిర్వహించే సభపై ఉత్కంఠ నెలకొంది. ఉస్మానియా యూనివర్సిటీలో సభ నిర్వహణకు అనుమతి ఇవ్వాలన్న కాంగ్రెస్ పార్టీ వినతి తిరస్కరణకు గురైంది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ వినతిని తిరస్కరిస్తున్నట్లు ఓయూ గవర్నింగ్ కౌన్సిల్ శనివారం ఓ ప్రకటన జారీ చేసింది. దీంతో సభ నిర్వహణ డైలామాలో పడింది.

కాగా, మే 6న తెలంగాణ పర్యటనకు రానున్న రాహుల్ గాంధీ.. అదే రోజున వరంగల్‌లో నిర్వహించనున్న బహిరంగ సభకు హాజరవుతారు. ఆ మరునాడు హైదరాబాద్‌లో ఆయన పార్టీ కార్యకర్తలు, నేతలతో సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా ఓయూలోనూ రాహుల్ గాంధీ కోసం ఓ సభ నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ యూనివర్సిటీ అధికారులను కోరింది. అయితే, ఈ ప్రతిపాదనపై సుధీర్ఘంగా ఆలోచన చేసిన ఓయూ గవర్నింగ్ కౌన్సిల్.. రాహుల్ గాంధీ సభకు అనుమతిని నిరాకరిస్తూ ప్రకటన జారీ చేసింది. దీంతో సభ నిర్వహిస్తారా? లేదా? అన్నది చూడాలి.

# ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్ష

వరంగల్, ఏప్రిల్ 29:ములుగు జల్లాలో జవహర్ నవోదయ విద్యాలయ 6వ తరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ బ్. పూర్ణిమ తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో టీఎస్ మోడల్ స్కూల్ లో 204 మంది విద్యార్థులకు గాను 157 మంది పరిక్షకు హాజరైనట్లు సూర్యనారాయణ తెలిపారు. జిఖఊూ గర్ల్స్ లో 120 కు గాను 92 మంది హాజరైనట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో 112 మంది విద్యార్థులకు గాను 76 మంది హాజరైనట్లు రాజేశ్వరరావు తెలిపారు. ఏటూరునాగారంలో 145 మందికి గాను 95 మంది హాజరయ్యారని వివరించారు.

# తెలంగాణ మీదుగా 5 హరిత క్షేత్ర కారిడార్లు; అంతర్రాష్ట్ర అనుసంధానానికి ఊపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: దేశంలో దేశంలోని వివిధ రాష్ట్రాల మధ్య రూ.8000 కోట్లతో 12 జాతీయ రహదారి ప్రాజెక్టులు.. 460 కిలోమీటర్ల పొడవైన 7 కేంద్రీయ రహదారి మౌలిక సదుపాయాల నిధి (సిఆర్ఐఎఫ్) ప్రాజెక్టులకు కేంద్ర రోడ్డు రవాణా-జాతీయ రహదారుల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ శంకుస్థాపన చేయడంతోపాటు వాటిని కేంద్ర మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి, కేంద్ర సహాయమంత్రి జనరల్ వి.కె.సింగ్‌లతో కలసి జాతికి అంకితం చేశారు. శంషాబాద్‌లోని హైదరాబాద్ ఎయిర్‌పోర్టు సమీపాన నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డిసహా రాష్ట్ర ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పలువురు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీ గడ్కరీ మాట్లాడుతూ- ఈ జాతీయ రహదారులతో అంతర్రాష్ట్ర అనుసంధానానికి ఊపు లభిస్తుందని చెప్పారు. ఈ మేరకు తెలంగాణ నుంచి మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నిరంతర ప్రయాణ సదుపాయం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా జాతీయ రహదారుల అభివృద్ధి వేగవంతం కావడం ద్వారా ఈ ప్రాంతాల్లో వ్యాపార-వాణిజ్యాలకు ఉత్తేజం లభించడం సహా యువతకు సుస్థిర ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన చెప్పారు.

లోగడ 2014లో తెలంగాణ ఏర్పడే సమయానికి రాష్ట్రంలో 2,511 కిలోమీటర్ల జాతీయ రహదారులు ఉండగా, ప్రధానమంత్రి దార్శనికత, కేంద్ర రవాణాశాఖ మంత్రి చొరవ ఫలితంగా నేడు 4996 కిలోమీటర్ల స్థాయికి పెరిగిందని కేంద్ర సాంస్కృతిక-పర్యాటక.. ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖల మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి గుర్తుచేశారు. దీంతోపాటు రాష్ట్రంలో ప్రస్తుతం ప్రగతిలోగల ప్రాజెక్టుల గురించి శ్రీ కిషన్‌రెడ్డి వివరించారు. ఈ మేరకు జాతీయ రహదారి-44 పరిధిలో "కాళ్లకల్-గుండ్ల పోచంపల్లి; గుండ్ల పోచంపల్లి-బోనెన్‌పల్లి; తొండుపల్లి- కొత్తూరు మార్గాలను సర్వీస్ రోడ్లు, గ్రేడ్ సెపరేటర్లు 6 వరుసల రహదారులుగా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. మరోవైపు భారతమాల-1 కింద జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ద్వారా రూ.44,658 కోట్లతో (1,314 కిలోమీటర్ల) జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని వెల్లడించారు. అదేవిధంగా కేంద్ర రోడ్డు రవాణా-జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ తన పరిధిలోని రోడ్లు- భవనాల (ఎన్‌హెచ్) విభాగం ద్వారా 2022-23 వార్షిక ప్రణాళిక అమలుకు రూ.9,147 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ పూర్తిచేసిన తర్వాత ఈ ప్రాజెక్టులు అమలు చేస్తామని ఆయన ప్రకటించారు.

# గ్లోబల్ పాటీదార్ బిజినెస్ సమిట్‌ను ప్రారంభించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ద్వారా గ్లోబల్ పాటీదార్ బిజినెస్ సమిట్ (జిపిబిఎస్) ను ప్రారంభించారు. ఈ శిఖర సమ్మేళనాన్ని సర్ దార్ ధామ్ ఏర్పాటు చేసింది. గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్రభాయి పటేల్, కేంద్ర మంత్రులు మరియు పరిశ్రమ రంగ ప్రముఖులు ఈ కార్యక్రమం లో పాలుపంచుకొన్న వారిలో ఉన్నారు.

ప్రధాన మంత్రి ఈ కార్యక్రమం లో మాట్లాడుతూ, సూరత్ నగరాని కి ప్రపంచం లో అత్యంత వేగం గా వృద్ధి చెందుతున్న నగరాల లో ఒక నగరం అనే స్థాయి ఉంది అన్నారు. ప్రస్తుతం భారతదేశం లో ఎన్నో అవకాశాలు ఉన్నాయి అంటూ సర్ దార్ పటేల్ ఆడిన మాటల ను ప్రధాన మంత్రి గుర్తు కు తెచ్చారు. "మనం చేయవలసిందల్లా మన ఆత్మ విశ్వాసాన్ని, ఆత్మనిర్భరత తాలూకు భావన ను బలపరచుకోవడమే. ఈ విశ్వాసం ఎప్పుడు వస్తుంది అంటే అది ప్రతి ఒక్కరు అభివృద్ధి లో పాలుపంచుకోవడమనేది జరిగినప్పుడు, అభివృద్ధి లో ప్రతి ఒక్కరి ప్రయత్నం ఇమిడి ఉన్నప్పుడు" అని ఆయన అన్నారు.

దేశం లో నవ పారిశ్రామికత్వం తాలూకు ఉత్సాహం వర్ధిల్లుతున్న అంశం పై ప్రధాన మంత్రి మాట్లాడుతూ, సాధారణ కుటుంబాల కు చెందిన యువతీ యువకులు సైతం ఒక నవ పారిశ్రామికవేత్త లు కావడం, నవపారిశ్రామికవేత్తలు గా అవ్వాలి అనేటటువంటి కలల ను కంటూ ఉండడం, మరి నవ పారిశ్రామికులు అయినందుకు గర్వపడుతూ ఉండే అటువంటి ఒక వాతావరణం దేశం లో ఏర్పడేటట్టు గా ప్రభుత్వం తన విధానాల ద్వారా, తన కార్యాచరణ ద్వారా నిరంతరం యత్నిస్తున్నది అని ప్రధాన మంత్రి వివరించారు.

ముద్ర యోజన వంటి పథకాలు ప్రజల కు వారు ఎన్నడూ కలనైనా కననటువంటి వ్యాపారం లోకి అడుగుపెట్టే శక్తి ని ఇస్తున్నాయి అని ప్రధాన మంత్రి అన్నారు. అదే విధం గా నూతన ఆవిష్కరణ లు, ప్రతిభ, ఇంకా యూనికార్న్ ల తాలూకు స్వప్నాల ను నెరవేర్చుకోవడం లో స్టార్ట్-అప్ ఇండియా తోడ్పడుతోంది. ఉత్పత్తి తో ముడిపెట్టిన ప్రోత్సాహకం (పిఎల్ఐ) అనేది సాంప్రదాయిక రంగాల లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది; కొత్త కొత్త రంగాల లో నూతన అవకాశాల ను పిఎల్ఐ కల్పిస్తోంది అని ప్రధాన మంత్రి అన్నారు. మహమ్మారి సవాళ్ళు ఎదురైనప్పటికీ కూడాను, దేశం లో ఎమ్ఎస్ఎమ్ఇ రంగం శరవేగం గా పురోగమించింది అని ఆయన తెలిపారు. పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందడం తో ఈ రంగం లో లక్షల కొద్దీ ఉద్యోగాలు పదిలం గా ఉన్నాయి; మరి ప్రస్తుతం ఈ రంగం ఉపాధి తాలూకు కొత్త దారుల ను తెరుస్తోంది. పిఎమ్-స్వనిధి పథకం వీధుల లో తిరుగుతూ వస్తువుల ను విక్రయించే వారికి బ్యాంకింగు ను, ఫినాన్స్ ను అందుబాటు లోకి తీసుకు రావడం ద్వారా వీధి వ్యాపారుల కు వృద్ధి గాథ తో అనుబంధాన్ని కల్పించింది. ఈ పథకం గడువు ను 2024వ సంవత్సరం డిసెంబర్ వరకు ఇటీవలే పొడిగించడం జరిగింది అని ఆయన చెప్పారు.

ప్రతి చిన్న, పెద్ద వ్యాపారాలు దేశ ప్రగతి కి వాటి వంతు తోడ్పాటు ను అందిస్తున్నాయి; మరి ఈ యొక్క సబ్ కా ప్రయాస్ అనేది అమృత కాలం లో న్యూ ఇండియా యొక్క బలం గా మారుతోంది అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ సంవత్సరపు శిఖర సమ్మేళనం ఈ దృష్టికోణాన్ని సమగ్రం గా చర్చిస్తోందంటూ ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని గుజరాతీ భాష లోకి మార్చివేసి, జాతీయ హితం ముడిపడిన అంశాల పై కృషి చేసి, ఆలోచనల ను, ప్రపంచవ్యాప్తం గా అమలు లో ఉన్న మంచి అభ్యాసాల ను, ప్రభుత్వ విధానాల ను అక్షరబద్ధం చేయడానికి మరి వాటి విశ్లేషణ ను కూడా చేపట్టడానికి అనుభవజ్ఞులతోను, యువ సభ్యుల తోను కూడిన సమూహాల ను ఏర్పాటు చేయవలసిం ది గా పాటీదార్ సముదాయానికి సూచించారు. ప్రభుత్వం లో మరియు విద్య రంగం లో జోక్యం కోసమని ఫిన్ టెక్, నైపుణ్యాల అభివృద్ధి, ఫినాన్షల్ ఇన్ క్లూషన్ వంటి విషయాల ను తీసుకోవచ్చును అని ఆయన అన్నారు. అదే మాదిరి గా, మొత్తంమీద అమలు కు ఉత్తమ పద్ధతి ని అన్వేషించడం కోసం, ఇంకా ప్రతి స్థాయి లో ఉపయోగకరమైనటువంటి జోక్యం పై సలహాల ను ఇవ్వడం కోసం జాతీయ విద్య విధానాన్ని కూడా చేపట్టవచ్చును అని ఆయన అన్నారు.

వ్యవసాయాన్ని ఆధునికీకరించే మార్గాల ను అన్వేషించాలని, వ్యవసాయరంగం లోకి పెట్టుబడి ని తీసుకు వచ్చే మార్గాల ను శోధించాలని శిఖర సమ్మేళనాని కి ప్రధాన మంత్రి విజ్ఞప్తి చేశారు. సాగు చేయడానికి కొత్త పద్ధతులను, కొత్త కొత్త పంటల ను సూచించడం కోసం గుజరాత్ నేలల ను అధ్యయనం చేయడం కోసం బృందాల ను ఏర్పాటు చేయవచ్చు అని ఆయన సూచించారు. కొన్ని దశాబ్దాల క్రితం గుజరాత్ లో పాడి ఉద్యమం మొదలైంది, అది గుజరాత్ లోని రైతు ల ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చివేసింది అని ఆయన ఒక ఉదాహరణ లాగా ప్రస్తావించారు. వ్యవసాయం పై ఆధారపడే పరిశ్రమల ను ప్రోత్సహించడం కోసం మనం తగ్గ మార్గాల ను వెతకవలసిన అవసరం ఉంది అని ఆయన అన్నారు. ఆ తరహా ప్రయాసలు ఖాద్య తైలాల దిగుమతి ని తగ్గించడం లో సాయఃపడగలుగుతాయి అని ఆయన అన్నారు. ఫూడ్ ప్రోసెసింగ్ ఇండస్ట్రీ లో ఉన్న అవకాశాల ను గురించి ఆయన నొక్కిచెప్పారు. తెర మీద కు వస్తున్న ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేశన్స్ (ఎఫ్ పిఒ స్) ను గమనించాలని, ఎందుకంటే అవి రంగం లోకి ప్రవేశించడం తో అనేక అవకాశాలు అందివస్తున్నాయని సభికుల తో ఆయన చెప్పారు. ప్రాకృతిక వ్యవసాయం రంగం లో కూడా కృషి చేయాలంటూ ప్రధాన మంత్రి కోరారు. వ్యవసాయ క్షేత్రాల లో విడిచిపెట్టిన చోట్ల ను సోలర్ పేనల్స్ అమర్చేందుకు ఉపయోగించుకొనే అవకాశం ఉందేమో గమనించాలని ప్రధాన మంత్రి అన్నారు. ఇటీవలే ప్రారంభించిన అమృత్ సరోవర్ అభియాన్ కు వారి వంతు తోడ్పాటు ను అందించాలి అని ఆయన వారిని అడిగారు. ఇటీవలే నిర్వహించిన ఆయుర్వేద్ సమిట్ ను గురించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, మూలిక లు మరియు ఆయుష్ రంగం లో కొంగొత్త అవకాశాలకేసి దృష్టి సారించవచ్చును అన్నారు.

ఆర్థిక సాంప్రాయ్యాల పట్ల ఒక కొత్త దృక్పథం ఏర్పడాలి అంటూ ప్రధాన మంత్రి పిలుపునిచ్చారు. పరిశ్రమల ను పెద్ద నగరాల లో ఏర్పాటు చేసేందుకు బదులు గా చిన్న నగరాల లో ఏర్పాటు చేయవచ్చును అనే నిర్ణయాన్ని తీసుకోవచ్చును అని ఆయన నొక్కిచెప్పారు. పల్లెల లో పారిశ్రామిక కార్యకలాపాల కు కు చోటిచ్చిన జ్యోతిగ్రామ్ యోజన ను గురించి ఆయన ఉదాహరించారు. ఇప్పుడిక చిన్న పట్టణాల లో, చిన్న నగరాల లో అటువంటి కార్యాల ను చేపట్టవచ్చును అని ఆయన అన్నారు.

పాటీదార్ సముదాయం యొక్క సామాజిక, ఆర్థిక అభివృద్ధి కి దన్ను గా నిలవడం కోసం సర్ దార్ ధామ్ 'మిశన్ 2026' లో భాగం గా గ్లోబల్ పాటీదార్ బిజినెస్ సమిట్ (జిపిబిఎస్) ను ఏర్పాటు చేస్తున్నది. ఈ శిఖర సమ్మేళనాన్ని ప్రతి రెండు సంవత్సరాల కు ఏర్పాటు చేయడం జరుగుతున్నది. ఒకటో శిఖర సమ్మేళనం 2018వ సంవత్సరం లో, రెండో శిఖర సమ్మేళనం 2020 వ సంవత్సరం లో గాంధీనగర్ లో జరిగాయి. వర్తమాన శిఖర సమ్మేళనాన్ని సూరత్ లో నిర్వహించడం జరుగుతోంది. "ఆత్మనిర్భర్ సముదాయం నుంచి ఆత్మనిర్భర్ గుజరాత్ మరియు భారతదేశం" అనేది జిపిబిఎస్ 2022 యొక్క ప్రధాన ఇతివృత్తం గా ఉంది. ఈ శిఖర సమ్మేళనం ఉద్దేశ్యం ఏమిటంటే అది పాటీదార్ సముదాయం లోని చిన్న, మధ్యతరహా మరియు పెద్ద వాణిజ్య సంస్థల ను ఒక చోటు కు తీసుకు రావడం, నవ పారిశ్రామికవేత్తల కు ప్రోత్సాహాన్ని మరియు సమర్థన ను ఇవ్వడం, విద్యావంతులైన యువతుల కు యువకుల కు శిక్షణ ను ఇవ్వడం, ఉపాధి పరంగా వారికి సాయపడడం అనేవే. ఏప్రిల్ 29వ తేదీ మొదలుకొని మే 1వ తేదీ వరకు మూడు రోజుల పాటు సాగేటటువంటి ఈ శిఖర సమ్మేళనం లో ప్రభుత్వ పారిశ్రామిక విధానం, సూక్ష్మ, లఘు, మధ్యతరహా వాణిజ్య సంస్థ లు (ఎమ్ఎస్ఎమ్ఇ స్) , స్టార్ట్-అప్స్, నూతన ఆవిష్కరణ ల సంబంధి విభిన్న అంశాలు చర్చ కు రాగలవు.

# అజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా "కిసాన్ భగీదారీ ప్రాథమిక హమారీ" కార్యక్రమం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా మత్స్య, పశు సంవర్ధక, పాడి పరిశ్రమల మంత్రిత్వ శాఖ వ్యవసాయం మరియు రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖతో కలిసి ఏప్రిల్ 25 నుండి 30, 2022 వరకు వారం రోజుల పాటు "కిసాన్ భగీదారీ ప్రాథమిక హమారీ" ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ ప్రచార కార్యక్రమం నాలుగో రోజున, 28 ఏప్రిల్ 2022న మత్స్యశాఖ

(డీఓఎఫ్), పశుసంవర్ధక మరియు పాడిపరిశ్రమ శాఖ (డీఏహెచ్‌డీ)తో కలిసి వర్చువల్ విధానంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. మత్స్య, పశు సంవర్ధక మరియు పాడిపరిశ్రమ మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న వివిధ పథకాలను గురించి మత్స్యకారులు, చేపల పెంపకందారులు, పశువులు,పాడి రైతులు మరియు ఇతర భాగస్వామ్య పక్షాల వారికి సామూహికంగా అవగాహన కల్పించడం, ప్రయోజనాలను పొందేలా వారిని ప్రోత్సహించడం ఈ అవగాహన కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. కేంద్ర మత్స్య, పశుసంవర్ధక మరియు పాడిపరిశ్రమ శాఖ మంత్రి శ్రీ పరుషోత్తం రూపాలా ఈ కార్యక్రమానికి విచ్చేసి, ఉపాధి మరియు జీవనోపాధిలో మత్స్య పరిశ్రమ మరియు పశుసంవర్ధక రంగానికి గల ప్రాముఖ్యతను గురించి తెలియజేశారు. వివిధ రాష్ట్రాల రైతులతో సంభాషించి ప్రోత్సహించారు. వారు మంత్రిత్వ శాఖ యొక్క వివిధ పథకాల క్రింద ప్రయోజనాలను పొందేందుకు. ఈ కార్యక్రమం ఎంతగానో దోహదం చేస్తుందని అన్నారు. కేంద్ర మత్స్య, పశు సంవర్ధక మరియు పాడిపరిశ్రమల శాఖ సహాయ మంత్రులు శ్రీ సంజీవ్ కుమార్ బల్యాన్, డాక్టర్ ఎల్ మురుగన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డీఏహెచ్‌డీ సంయుక్త కార్యదర్శి

డాక్టర్ ఓపీ చౌదరి ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను మరియు పాల్గొనేవారిని స్వాగతం పలికారు.ఈ తరహా కార్యక్రమంపై తన ఆలోచనలను పంచుకున్నారు. ఈ సెషన్‌లో రైతులు మరియు వ్యవసాయ సంస్థలకు అనుబంధంగా ఉన్న డీఓఎఫ్ యొక్క ప్రధాన పథకం "ప్రధాన్ మంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై)", మత్స్య మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి (ఎఫ్ఐడీఎఫ్) మరియు కిసాన్ క్రెడిట్ కార్డ్ (కేసీసీ)తో పాటు ఎన్ఎల్ఎం/ ఆర్‌జీఎంజ/ ఏహెచ్ఐడీఎఫ్ యొక్క వివిధ వ్యవస్థాపకత పథకాలను మత్స్య మరియు అనుబంధ కార్యకలాపాలను గురించి ప్రధానంగా వివరించారు. ఈవెంట్ డీఏహెచ్‌డీ యొక్క అధికారిక ఫేస్‌బుక్ పేజీలో ప్రత్యక్ష ప్రసారం చేయబడింది. అనేక మంది వ్యక్తులు ఆన్‌లైన్‌లో ఈ కార్యక్రమంలో చేరారు. భారతదేశం అంతటా దాదాపు 2000 ప్రదేశాల నుండి లక్ష కంటే ఎక్కువ మంది రైతులు సెషన్‌లో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఇన్‌ల్యాండ్ ఫిషరీస్ జాయింట్ సెక్రటరీ శ్రీ సాగర్ మెహ్రా ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా రైతులు వారి ఉత్సాహం మరియు చురుకైన భాగస్వామ్యానికి ధన్యవాదాలు తెలుపుతూ తన ముగింపు వ్యాఖ్యలు చేశారు. మత్స్యశాఖలో గత వ్యవస్థాపక అవకాశాలను ప్రోత్సహించడానికి, ప్రస్తుతం ఉన్న రైతులను ప్రోత్సహించడానికి మత్స్య పారిశ్రామికవేత్తల విజయగాథల వీడియోల రూపంలో ప్రదర్శించారు.

# తెలంగాణ ఆర్టీసీ మరో ఆఫర్ - నిరుద్యోగుల కోసం బస్సుపాసులపై డిస్కౌంట్

హైదరాబాద్, ఏప్రిల్ 30:పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న తెలంగాణ నిరుద్యోగ యువతకు బస్సులపై ఆర్టీసీ డిస్కౌంట్ ని ప్రకటించింది. నిరుద్యోగ యువతకు చేయూత అందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది ఆర్టీసీ. సిటీ ఆర్డినరీ అలాగే మెట్రో ఎక్స్రెస్ ల పై 20% డిస్కౌంట్ అందించనున్నట్లు గా స్పష్టం చేసింది తెలంగాణ ఆర్టీసీ. ఈ రెండు రకాల బస్సు పాసులు నగరంలోని అన్ని బస్ పాస్ కౌంటర్లలో పొందవచ్చునని తెలిపింది బస్ పాస్ పొందడానికి దరఖాస్తుకు సంతకం చేసిన ఆధార్ కార్డు తో పాటుగా కోచింగ్ సెంటర్ ఐడీ కార్డు జిరాక్స్ జత చేయాల్సి ఉంటుంది. ఆర్డినరీ బస్సు పాస్ మూడు నెలలకు 20 శాతం డిస్కౌంట్ తో ఇవ్వనున్నట్లు ప్రకటించింది.

# రసాయన పరిశ్రమలో భారీ ప్రమాదం.. మంటలు, పొగతో స్థానికుల్లో భయం, భయం..

మెదక్, ఏప్రిల్ 30: సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరు మండలం పాశమైలారం పారిశ్రామికవాడలోని మొనసిస్ లైఫ్ సైన్సెస్‌లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. పాశమైలారం పారిశ్రామికవాడలోని ప్రజలంతా ఒక్కసారి భయాందోళనకు గురయ్యారు. మోనాసిస్ లైఫ్ సైన్సెస్ రసాయన పరిశ్రమలో శనివారం మధ్యాహ్నం ఒక్కస

## ప్రమాదకరంగా అనంత సాగర్ - మియాపూర్ తండా రోడ్డు.

**-8 ఏళ్లు గడిచిపోతున్న నెరవేరని మంత్రి హరీష్ రావు హామీ.**

సంగారెడ్డి ఏప్రిల్ 30 (నేటి నిజం ప్రతినిధి) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలోని అనంతసాగర్ గ్రామం నుండి మియాపూర్ తండా వరకు వేసిన కంకర రోడ్డు పూర్తి అధ్వానంగా పాడైందని తండా వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు రేగోడు నుండి నారాయణఖేడ్ పట్టణానికి వెళ్ళే మార్గమైనందున ఆటోలు , కార్లు ,టెంపోలు, బైకుల పై నిత్యం ప్రజలు తిరుగుతుంటారు అనంతసాగర్ నుండి మియాపూర్ తండా వరకు రోడ్డంతా కంకర తెలిపోయి బీటలు వారి గుంతల మయంగా మారి పాదచారులు సైతం నడవలేని దుస్థితి లో ఉంది. రోజూ వందలాది వాహనాలు తిరుగుతూ అనేక ప్రమాదాలకు గురవుతున్నారు. అప్పటి నారాయణఖేడ్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లు కిష్టారెడ్డి , సురేష్ షెట్కార్ లు ఈ రోడ్డు ను వేయించారు. ప్రస్తుత ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి మధ్యంతర ఎన్నికలు నిలబడినప్పుడు అనంతసాగర్ గ్రామానికి ఎన్నికల ప్రచారానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు వచ్చినపుడు గ్రామస్తులు ఈ రోడ్డు విషయమును ఆయన దృష్టికి తీసుకొచ్చారు. మంత్రి హరీష్ రావు ఎన్నికల ప్రచారంలో ఆరు నెలల్లో కంకర రోడ్లు తారు రోడ్లు గా వేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. 8 ఏళ్లు గడిచిపోతున్న పట్టించుకునే నాథుడు లేడని ప్రజలు వాపోతున్నారు ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి కూడా పట్టించుకోవడం లేదని తండా వాసులు అనంతసాగర్ గ్రామ ప్రజలు బాధపడుతున్నారు వెంటనే జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని రోడ్డు బాగు చేసి ప్రమాదాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## నూతనంగా ప్రారంభించిన ఏడు రక్షణ కంపెనీలలో తొలి ఆరునెలల తాత్కాలిక వ్యక్తిగత లాభాల ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:రక్షణ రంగంలో విజయదశమి, అక్టోబర్ 15, 2021 సందర్భంగా జాతికి అంకితం చేసిన నూతన ఏడు కంపెనీలలో ఆరుకంపెనీలు తమ వ్యాపారంలో తొలి ఆరునెలల్లో- అంటే అక్టోబర్ 01,2021 నుంచి 31 మార్చి 2022 వరకు తాత్కాలిక లాభాలను సాధించినట్టు వెల్లడించాయి., ఒక్క యంత్ర ఇండియా లిమిటెడ్ (వైఐఎల్) మినహా, మిగిలిన కంపెనీలు - మ్యునిటిషయన్స్ ఇండియా లిమిటెడ్ ( ఎంఐఎల్) , ఆర్మర్డ్ వెహికిల్స్ నిగమ్ లిమిటెడ్ (ఎవిఎఎన్ఐ), అడ్వాన్స్డ్ వెపన్స్ అండ్ ఎక్విప్మెంట్ ఇండియా లిమిటెడ్ ( ఎడబ్ల్యుఇ ఇండియా), ట్రూప్ కంఫర్ట్స్ లిమిటెడ్ (టిసిఎల్), ఇండియా ఆప్టెల్ లిమిటెడ్ (ఐఎఎల్), గ్లైడర్స్ ఇండియా లిమిటెడ్ (జిఐఎల్) తాత్కాలిక లాభాలను ప్రకటించాయి.

వాటిని దేశానికి అంకితం చేసిన తర్వాత, తమ వ్యాపారాలను కార్పొరేట్ సంస్థలుగా ప్రారంభించేందుకు ఈ నూతన రక్షణ కంపెనీలకు తొలుత మద్దతునిచ్చేందుకు ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంది. గతంలో ఓఎఫ్ బి వద్ద ఉన్న మిగిలిన రూ. 70,776 కోట్ల విలువైన ఇండెంట్లను ఎటువంటి చట్టపరమైన మార్పులు చేయకుండా కాంట్రాక్టులుగా మార్చడం జరిగింది. ఆర్థిక సంవత్సరం 2021-22 లక్ష్యాలలో భాగంగా వ్యాపారం ప్రారంభించే తేదీకి ముందే రూ. 7,765 కోట్లను కొత్త రక్షణ కంపెనీలకు 60% సమీకృత బయానాగా గా అందించింది. ఏడు కొత్త కంపెనీలకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మూలధన వ్యయం, ఈక్విటీ కోసం రూ. 2,765.96 కోట్లను విడుదల చేసింది.

నూతన కార్పొరేట్ సం?థలకు అందించిన క్రియాత్మక, ఆర్థిక స్వయంప్రతిపత్తితో పాటుగా ప్రభుత్వ మద్దతు కలిసి ఈ ఆయుధ కర్మాగారాల పనితీరులో మలుపు తేవడం జరిగింది. తొలి ఆరునెలల లోపే, ఈ ఆరు కంపెనీలు రూ. 8,400 కోట్లకు పైగా టర్నోవర్‌ను సాధించాయి. ముందు ఆర్థిక సంవత్సరాలలో గత ఓఎఫ్‌బి వాల్యూ ఆఫ్ ఇష్యూని పరిగిణలోకి తీసుకుంటే ఇది చెప్పుకోదగినది.

తొలి రోజు నుంచే, ఈ కంపెనీలు నూతన మార్కెట్లను అన్వేషించడం, ఎగుమతులు సహా వ్యాపారాన్ని విస్తరించడాన్ని ప్రారంభించాయి. వాటిని ప్రారంభించిన కొద్ది కాలంలోనే, ఈ కంపెనీలు వరుసగా రూ. 3,000 కోట్లు, రూ. 600 కోట్ల దేశీయ కాంట్రాక్టులను, ఎగుమతి ఆర్డర్లను సాధించాయి. వీటిలో ఎంఐఎల్ రూ. 500 కోట్ల విలువైన అతి భారీ ఆయుధ ఎగుమతి ఆర్డర్‌ను సంపాదించింది. ఈ కంపెనీలు సంస్థాగతంగా, సమన్వయ కృషి ద్వారా నూతన ఉత్పత్తులను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాయి. భారతీ రైల్వేల నుంచి ఆక్సెల్స్ (ఇరుసులు) కోసం రూ. 251 కోట్ల విలువైన ఆర్డర్‌ను వైఐఎల్ సంపాదించింది.

తమ వనరులను అభిలషణీయంగా వినియోగించేందుకు, ఖర్చు తగ్గింపు దిశగా ఈ నూతన సంస్థలు చర్యలకు శ్రీకారం చుట్టాయి. ఓవర్ టైం, ఉత్పత్తికి పనికిరాని కార్యకలాపాలు వంటి ప్రాంతాలలో ఖర్చు తగ్గించడంపై దృష్టి పెట్టిన ఈ కంపెనీలు తొలి ఆరునెలల కాలంలోనే దాదాపు 9.68% సంచిత పొదుపును సాధించాయి.

ఈ నూతన కంపెనీల పనితీరు విషయంలో అవసరమైతే సకాలంలో జోక్యం చేసుకునేందుకు క్రమ పద్ధతిలో శాఖ పర్యవేక్షిస్తోంది. తద్వారా ఓఎఫ్‌బి కార్పొరేటీకరణ లక్ష్యాలను సాధించేందుకు చర్యలు తీసుకుంటోంది.

ప్రభుత్వం 16 జూన్, 2021న రక్షణ రంగ ఉత్పత్తి వ్యవస్థలో ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న భారీ సంస్కరణ అయిన ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డును మార్చాలన్న ప్రధాన నిర్ణయాన్ని తీసుకుంది.. రక్షణ మంత్రిత్వ శాఖ కింద ఉప కార్యాలయంగా ఉన్న ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డును వృత్తిపరమైన నిర్వహణతో ఏడు ప్రభుత్వ యాజమాన్యంలోని కార్పొరేట్‌సంస్థలుగా మార్చాలన్న నిర్ణయం తీసుకుంది.

## గణపసముద్రం పునర్నిర్మాణంతో ఘణపురం ఖ్యాతిని పెంచుతాం : మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి, ఏప్రిల్ 30:: గణపసముద్రం పునర్నిర్మాణంతో ఘణపురం ఖ్యాతిని పెంచుతామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. 800 ఏండ్లకు పైగా చరిత్రగల గణపసముద్రం పునర్నిర్మాణం చేపడుతామని ప్రకటించారు. సప్తసముద్రాల కన్నా ముందే కాకతీయ సామంతరాజులు గణపసముద్రాన్ని నిర్మించారని గుర్తు చేశారు. ఘణపురం గ్రామానికి ఇబ్బంది లేకుండా గణపసముద్రం చుట్టూ కరకట్టల నిర్మాణంతో పాటు సుందరీకరణ పనులు చేపడుతామని మంత్రి తెలిపారు. ఘణపురం కోట ట్రెక్కింగ్‌కు ప్రసిద్ధి కాబట్టి పర్యాటకం అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

గణపసముద్రానికి ఘణపురం కాలువ అనుసంధానం చేస్తామని మంత్రి నిరంజన్ రెడ్డి ప్రకటించారు. బుద్దారం చెరువు కట్ట, గణపసముద్రం కట్టను నిపుణుల కమిటీ పరిశీలించింది. బుద్దారం కట్ట ఎత్తు పెంపుకై పరిశీలించారు. బుద్దారం స్టేజ్ 1 పనులను త్వరలో ప్రారంభించాలన్నారు. బుద్దారం కాలువ కింద ఆయకట్టు కోసం సర్వే పూర్తి చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. కల్వకుర్తి ఆయకట్టు కింద ఆన్ లైన్ రిజర్వాయర్లను వెంటనే నిర్మించాలని ఆదేశించారు. పంటలు కోత దశకు వచ్చేసరికి నీళ్లు లేక ఎండుతున్నాయి.. ఆన్ లైన్ రిజర్వాయర్లతో ఇబ్బందులు తొలగుతాయన్నారు. ఏదుల రిజర్వాయర్ వద్ద తూము నిర్మించాలని ఆదేశించారు. గణపసముద్రం, బుద్దారం పెద్దచెరువులను రిజర్వాయర్లుగా మారుస్తూ ఇటీవల ప్రభుత్వ ఉత్తర్వులు చేసిన సంగతి తెలిసిందే.

హైదరాబాద్ మంత్రుల నివాస సముదాయంలో మంత్రి నిరంజన్ రెడ్డితో నీటిపారుదల నిపుణుల కమిటీ సమావేశమయ్యారు. ఈ సమావేశానికి సీఈ (సెంట్రల్ డిజైన్ అర్గనైజేషన్) శ్రీనివాస్, వనపర్తి చీఫ్ ఇంజినీర్ రఘునాథ్ రావు , నాగర్ కర్నూలు చీఫ్ ఇంజినీర్ హమీద్ ఖాన్, ఎస్ఈలు సత్యనారాయణ రెడ్డి, సత్యశీలారెడ్డి, శ్రీనివాస్, డీఈ సత్యనారాయణ గౌడ్ తదితరులు హాజరయ్యారు.

# ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మూడు రాష్ట్రాల్లో ఆర్ఈసీ ఆధ్వర్యంలో 'బిజిలీ ఉత్సవా'ల నిర్వహణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ కంపెనీ రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'లో భాగంగా - భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయిన సందర్భాన్ని పురస్కరించుకుని, మణిపూర్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో 'బిజిలీ ఉత్సవ్'లను నిర్వహించింది. దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామజ్యోతి యోజన (డీడీయూజీజేవై) కింద అన్ని గ్రామాలకు విద్యుత్ మౌలిక సదుపాయాలను విజయవంతంగా అందించిన నాలుగు సంవత్సరాల వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 28న ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటిసారిగా 28 ఏప్రిల్ 2018న డీడీయూజీజేవై పథకం కింద గ్రిడ్‌కు అనుసంధానమైన చివరి గ్రామం కాబట్టి, వేడుకలు జరిగిన గ్రామాలలో మణిపూర్ లోని లీసాంగ్ గ్రామం ఒకటిగా నిలిచింది. దేశవ్యాప్తంగా గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమాన్ని గొప్ప విజయగాథగా ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ గుర్తించింది.

అనేక మంది ప్రముఖులు ఈ కార్యక్రమానికి విచ్చేశారు. అంతేగాక సమీప గ్రామాలు జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. విద్యుత్ వల్ల కలిగే ప్రయోజనాలు, గ్రామీణ ప్రాంతాల్లో విద్యుద్దీకరణ సమయంలో ఎదురయ్యే సవాళ్లు, విద్యుత్ అందుబాటులోకి వచ్చిన తరువాత జీవన నాణ్యత ఎలా మెరుగుపడిందనే అంశాలను ప్రముఖులు వివరించారు. డీడీయూజీజేవై పథకం వల్ల కలిగిన లాభాలను, వారి అనుభవాలను లబ్దిదారులు ఈ సందర్భంగా వేదిక ద్వారా పంచుకున్నారు. గ్రామస్తులతో మమేకమయ్యేందుకు, విద్యుత్ వినియోగం, బిల్లింగ్, ఇంధన సామర్థ్యం మొదలైన వాటిపై అవగాహన కల్పించేందుకు 'నృత్యం లోక్ గయాన్' వంటి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ప్రజలను చైతన్యవంతులను చేయడానికి వివిధ ప్రభుత్వ కార్యక్రమాలపై క్విజ్ కూడా నిర్వహించడం జరిగింది. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎల్ ఈడీ బల్బులను బహుమతులుగా పంపిణీ చేయడంతో కార్యక్రమం ముగిసింది. పెద్ద సంఖ్యలో రద్దీ ఉన్నందున, సామాజిక దూరం పాటించడం, ముసుగులు ధరించడం వంటి అన్ని కోవిడ్ భద్రతా విధానాలను పాటించడం జరిగింది. హాజరైన వారందరికీ మాస్కులు పంపిణీ చేశారు.

# రాజస్థాన్‌లో జల్ జీవన్ మిషన్ అమలును 17 మంది ఎంపీలు & పిహెచ్ఈడీ మంత్రి, అధికారులతో సమీక్షించిన కేంద్ర జల శక్తి మంత్రి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:కేంద్ర జలశక్తి మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్ ఈరోజు జైపూర్‌లో జల్ జీవన్ మిషన్ (జెజెఎం)పై రాజస్థాన్‌లోని 17 మంది పార్లమెంటు సభ్యులు (ఎంపిలు) మరియు రాష్ట్రంలో మిషన్ అమలును వేగవంతం చేయడానికి పిహెచ్ఇడి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు/ సూపరింటెండెంట్ ఇంజనీర్లు అందరూ వర్చువల్‌గా పాల్గొన్నారు. రాజస్థాన్‌లోని ఏసీఎస్, పిహెచ్ఈడీ స్వాగత ప్రసంగంతో సమావేశం ప్రారంభమైంది. అనంతరం జాతీయ జల్ జీవన్ మిషన్ అదనపు కార్యదర్శి మరియు మిషన్ డైరెక్టర్ సంక్షిప్త ప్రదర్శనను అందించారు. ఆయన రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో మిషన్ అవలోకనం మరియు పనుల అమలు స్థితిని పంచుకున్నారు. జాతీయ సగటుతో ప్రణాళికాబద్ధమైన స్థితితో పాటు మిషన్ అమలులో పార్లమెంటు సభ్యుల పాత్ర గురించి కూడా ఆయన వివరించారు.

రోజంతా జరిగిన సమీక్షా సమావేశంలో చురుగ్గా పాల్గొన్నందుకు రాజస్థాన్ పార్లమెంటు సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ కేంద్ర మంత్రి జల్ శక్తి ఆలోచనలను ప్రశంసించారు. అలాగే మిషన్ యొక్క నాణ్యతను నిర్ధారించడంతో పాటు మిషన్ అమలు వేగం మెరుగుపరిచేందుకు అందించిన విలువైన సూచనలను ప్రశంసించారు. ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి, ముఖ్యంగా పేద ఉ అట్టడుగు వర్గాలకు 'ఎవరినీ వదిలిపెట్టకుండా' భరోసా ఇవ్వడానికి భారత ప్రభుత్వం యొక్క వివిధ జీవితాన్ని మార్చే కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో జల్ జీవన్ మిషన్ యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. సమాజ భాగస్వామ్యం మరియు సాధికారత మిషన్ యొక్క ఆత్మ అని శ్రీ షెకావత్ పేర్కొన్నారు. ఇది దాని విజయానికి దారి తీస్తుందన్నారు. అందువల్ల, గ్రామ కార్యాచరణ ప్రణాళిక (విఏపీ) తయారీ నుండి ప్రారంభించి మిషన్ పనులలో స్థానిక గ్రామ సమాజాన్ని భాగస్వామ్యం చేయడానికి రాష్ట్రం అన్ని ప్రయత్నాలు చేయాలి. జల్ జీవన్ మిషన్‌ను 'జన్ ఆందోళన్'గా, ప్రజా ఉద్యమంగా మార్చేందుకు పార్లమెంట్ సభ్యులందరూ భాగస్వాములయ్యేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఎప్పటికప్పుడు తనిఖీలు చేయడం మరియు దిద్దుబాటు చర్యలు చేపట్టడం ద్వారా పనుల నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని శ్రీ షెకావత్ సీనియర్ అధికారులందరికీ సూచించారు. భారత ప్రభుత్వం నుండి నిధుల కొరత ఉండదని అలాగే రాష్ట్రాన్ని 'హర్ ఘర్ జల్'గా మార్చడానికి అవసరమైన సహాయాన్ని అందజేస్తానని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో తాగునీటి సరఫరాకు సంబంధించిన ఏదైనా సమస్యను పరిష్కరించడానికి అవసరమైనప్పుడు తనను సంప్రదించాల్సిందిగా ఆయన రాష్ట్ర పిహెచ్ఈడీ మంత్రి మరియు సీనియర్ అధికారులను ఆహ్వానించారు.

చివరగా గ్రామీణ గృహాలకు నీటి సరఫరాకు అంతరాయం కలగకుండా తాగునీటి వనరులను మెరుగుపరచడంపై ఆయన దృష్టి సారించారు. మూల సుస్థిరత కోసం గ్రామ స్థాయిలో ఎంజీఎన్ఆర్ఈఎస్, 15వ ఎఫ్‌సీ టైడ్ గ్రాంట్లు, డిఎండిఎఫ్ మొదలైన పథకాలను రూపొందించడం ద్వారా కన్వర్జెన్స్‌ను అన్వేషించడంపై ఆయన నొక్కి చెప్పారు.

రాజస్థాన్ పిహెచ్ఈడీ మంత్రి తన వ్యాఖ్యలలో స్థిరమైన కుళాయి నీటి సరఫరాను నిర్ధారించడంలో రాష్ట్రం ఎదుర్కొంటున్న భౌగోళిక సవాలు మరియు పరిమాణంలో చిన్నదైన 'ధానిస్' అని పిలువబడే అనేక నివాసాల దూరాన్ని గురించి ప్రస్తావించారు. పనుల్లో నాణ్యతకు భరోసానిస్తూనే మిషన్ అమలులో వేగం పెంచాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

రాష్ట్రంలోని 105.69 లక్షల గ్రామీణ కుటుంబాలు ఉండగా 2019 ఆగస్టులో మిషన్ ప్రారంభించిన సమయంలో వారిలో కేవలం 11.74 లక్షల మంది మాత్రమే తమ ఇళ్లలో కుళాయి నీటి సరఫరాను కలిగి ఉన్నారు. ఆ సంఖ్య ఇప్పటివరకు 25.61 లక్షల హెచ్‌హెచ్‌లకు (24.23%) పెరిగింది. 2022-23లో జల్ జీవన్ మిషన్ కింద రాష్ట్రానికి కేంద్ర గ్రాంట్‌గా దాదాపు రూ. 11,000 కోట్లను కేటాయించింది. ఇంకా తాగునీరు మరియు పారిశుద్ధ్యం కోసం ఆర్ఎల్‌బిలు/పిఆర్ఐలకు 15వ ఆర్థిక సంఘం మంజూరు చేసిన గ్రాంట్‌గా రాష్ట్రానికి రూ. 1,774 కోట్లు అందుబాటులో ఉన్నాయి. 2022-23లో 32.64 లక్షల గ్రామీణ కుటుంబాలకు కుళాయి నీటి కనెక్షన్లను అందించాలని రాష్ట్రం యోచిస్తోంది, దీని కోసం జల్ శక్తి మంత్రిత్వ శాఖ వార్షిక కార్యాచరణ ప్రణాళికను ఆమోదించింది.

ఎంపీలు తమ తమ నియోజకవర్గాల్లో జరుగుతున్న పనుల పురోగతి, తక్షణమే శ్రద్ధ వహించాల్సిన పనుల నాణ్యత, మెరుగైన నీటి సరఫరా నాణ్యత, సక్రమంగా నీటి సరఫరా, స్థానిక ప్రజాప్రతినిధుల ప్రమేయం, ముఖ్యంగా గ్రామ పంచాయతీ/ గ్రామ నీరు ఉ పారిశుద్ధ్య కమిటీల గురించి తమ అభిప్రాయాలు మరియు ఆందోళనలను పంచుకున్నారు. పనుల నాణ్యతను నిర్ధారించడానికి ప్రణాళిక, అమలు మరియు పర్యవేక్షణ నుండి ప్రారంభించి, చిన్న పథకాలకు మూలం యొక్క సుస్థిరత కోసం అత్యధిక ప్రాధాన్యతలను అందించడం, బహుళ గ్రామాల పథకాలు/పెద్ద ప్రాజెక్టులకు సరైన నీటి కేటాయింపులు మొదలైన వాటితో పాటు అసమతుల్యత వంటి సమస్యలను కూడా హైలైట్ చేశారు. ప్లాన్‌లోని గృహాల సంఖ్య మరియు ఫీల్డ్‌లోని అనేక గ్రామాల్లో పనులు ప్రారంభించబడలేదు. జిల్లా కార్యాచరణ ప్రణాళికలను ఖరారు చేయకపోవడం, వ్యక్తిగత కుళాయి కనెక్షన్‌లు ముఖ్యంగా జైసల్మేర్, బార్మర్, జోధ్‌పూర్, పాలి, మొదలైన ఎడారి ప్రాంతాలలో చాలా కష్టంగా ఉన్న యాక్సెస్ చేయలేని ప్రాంతాల కోసం వేగవంతమైన ప్రణాళిక కోసం చర్చించారు.

ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం లక్ష్యాన్ని సాధించడానికి, మిషన్‌ను సమర్థవంతంగా మరియు నాణ్యమైన అమలు కోసం ప్రణాళిక చేయడం నుండి పర్యవేక్షించడం వరకు పార్లమెంటు సభ్యులందరూ పాల్గొనేలా చూడాలని ఎంపీలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి పని ప్రదేశంలో నీటి సరఫరా పనుల ఖర్చు అంచనా నెంబర్‌తో పాటు అందించాల్సిన కుళాయి కనెక్షన్లు, విక్రేత, పిహెచ్ఈడీ ఇంజనీర్, జిపి/విడబ్ల్యూఎస్‌సి చైర్‌పర్సన్, మొదలైన వారి సంప్రదింపు వివరాలు స్పష్టంగా కనిపించే ప్రదేశాలలో డిస్‌ప్లే బోర్డు ఉండాలని కూడా ఏకగ్రీవంగా నిర్ణయించారు. రన్నింగ్ మరియు చివరి బిల్లు చెల్లింపు కోసం థర్డ్ పార్టీ ఏజెన్సీ ద్వారా ఉమ్మడి తనిఖీ చేయాలని కూడా సూచించబడింది. దేశంలో అత్యధిక పశుసంపద రాజస్థాన్‌లో ఉన్నందున పశువులకు నీటి వసతి కల్పించాలనే డిమాండ్ ఉంది. గ్రామసభలు నిర్వహించి, గ్రామంలోని ప్రతి ఇంటికి, ప్రభుత్వ సంస్థకు కుళాయి నీటి సౌకర్యం కల్పించాలని తీర్మానం చేయడం ద్వారా 'హర్ ఘర్ జల్' గ్రామాలకు ధ్రువీకరణ అవసరమని ఎంపీలు నొక్కి చెప్పారు.

రాజస్థాన్ అడిషనల్ చీఫ్ సెక్రటరీ పిహెచ్ఈడీ వారి విలువైన సూచనల కోసం పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు మరియు రాష్ట్రంలోని ప్రతి గ్రామీణ గృహానికి కుళాయి నీటి సరఫరాను అందించడానికి రాష్ట్ర బృందం కొత్త శక్తి మరియు ఉత్సాహంతో పని చేస్తుందని హామీ ఇచ్చారు.

## మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం అవిరళ కృషి చేస్తుంది..!

**-రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు.**

మెదక్ ఏప్రిల్ 30 (నేటి నిజం ప్రతినిధి) శుక్రవారం మెదక్ పట్టణంలో రెండు కోట్ల రూపాయల వ్యయంతో తొమ్మిది వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన షాదీఖానా ను ప్రారంభించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత తెలంగాణ ప్రభుత్వం మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందిస్తున్నదని ఈ ఫలితాలు రాబోయే నాలుగు, ఐదు సంవత్సరాలలో ప్రస్ఫుటంగా కనిపిస్తాయని అన్నారు.రాబోయే కాలంలో డాక్టర్లు, ఇంజనీర్లు, ఉన్నత స్థాయి అధికారులను చూస్తామని అన్నారు. దేశంలో 80 శాతం పైగా బీద వర్గాలను ఉన్నారని వారి అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. అప్పటి కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రంజాన్ మాసంలో ఉదయం వేళ, సాయంకాలం వేళ విద్యుత్ ఉండేలా చూడాలని కోరేవారని కానీ నేడు 24 గంటలు విద్యుత్తు అందిస్తున్నామని అన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నమ్మవద్దని పని చేసే ప్రభుత్వాన్ని గుర్తించాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం స్వంత జాగా కలిగినవారికి ఒక్కో నియోజకవర్గంలో మూడు వేల మంది చొప్పున న ఇల్లు కట్టుకోవడానికి మూడు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించనుందని అన్నారు. పేద ముస్లిం మహిళలకు షాదీ ముబారక్ అందిస్తున్నామని మంత్రి వివరించారు.7 ఏళ్లలో ఎంతో ప్రగతి సాధించామని హైదరాబాదులో ఎటువంటి అల్లర్లు జరగలేదని అన్నారు. షాదీఖానా పై మరో అంతస్తు నిర్మించుటకు, అంతర్గత రహదారి నిర్మాణానికి అంచనాలు రూపొందించి త్వరలో నిధులు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు .షాదీఖానా నిర్వహణ బాధ్యత మీదేనని కమిటీ వేసుకొని మంచిగా నిర్వహించుకోవాలని వివాహాది శుభకార్యాలు చేసుకోవాలని సూచించారు. తెలంగాణ వచ్చిన తర్వాత నూతనంగా మెదక్ జిల్లా ఏర్పడి అన్ని రంగాలలో ముందుకు వెళుతుందని, చక్కటి రహదారులు, సిగ్నల్ ఏర్పాటుతో పాటు వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల మంజూరైందని మంత్రి వివరించారు. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ టాయిలెట్స్, కిచెన్ షెడ్ నిర్మాణానికి ఎంపీ నిధుల నుండి 35 లక్షలు అందజేస్తామని అన్నారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ షాదీఖానా ప్రహరీ గోడకు ఎమ్మెల్యే నిధుల నుండి 15 లక్షలు మంజూరు చేస్తున్నానని తెలిపారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మంత్రి, ప్రజాప్రతినిధులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేష్, ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ లావణ్య రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, దేవేందర్ రెడ్డి ,బట్టి జగపతి, ఆర్ డి ఓ సాయిరాం , ఇమాములు, మైనారిటీ అధికారి జెమెలా నాయక్ తదితరులు పాల్గొన్నారు. కూడా పాల్గొన్నారు

## మే 10న సదరం శిబిరం..!

సంగారెడ్డి, ఏప్రిల్ 30 (నేటి నిజం ప్రతినిధి) సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి నెల మూడవ మంగళవారం నిర్వహించు సదరం శిబిరాన్ని మే,2022 కు సంబంధించి రెండవ మంగళవారం (10.05.2022) న నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గాయత్రీదేవి శనివారం నాడొక ప్రకటనలో తెలిపారు.

సంబంధిత స్లాట్స్ మే 5న కేటాయించడం జరుగుతుందన్నారు. మీసేవ ద్వారా స్లాట్స్ బుక్ చేసుకుని సదరం శిబిరానికి హాజరుకావాలని ఆమె సూచించారు.

## మేం అడ్డుకుంటే బీజేపీ నేతలు ఎక్కడా తిరగలేరు.. బాల్క సుమన్ హెచ్చరిక

హైదరాబాద్, ఏప్రిల్ 30: తెలంగాణ బీజేపీ నేతలపై ప్రభుత్వ విప్ బాల్క సుమన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. టీఆర్ఎస్ఎల్పీలో ఎమ్మెల్యే నోముల భగత్‌తో కలిసి బాల్క సుమన్ మీడియాతో మాట్లాడారు. మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రసంగాన్ని అడ్డుకోవడం సరికాదన్నారు. అడ్డుకోవడమే మీ పని అయితే కిషన్ రెడ్డి తెలంగాణలో తిరగలేడు. బండి సంజయ్ పాదయాత్ర చేయలేడని హెచ్చరించారు. బీజేపీ నేతలది ఓర్వలేని తనమని మండిపడ్డారు. బండి సంజయ్‌ది పాదయాత్ర కాదు.. పాపాలను కడుక్కునే యాత్ర అని విమర్శించారు. తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు తగ్గాయని తెలిపారు. అన్ని రంగాలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. మోదీ అసమర్థత వల్ల దేశంలో కరెంట్ కోతలు ఏర్పడ్డాయన్నారు.

## సముద్ర ఉత్పత్తుల ఎగుమతులలో దేశంలోనే అగ్రగామిగా ఆంధ్ర ప్రదేశ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:కేంద్ర సమాచార ప్రసార శాఖ, మత్స్యశాఖ సహాయ మంత్రి శ్రీ ఎల్.మురుగన్ మచిలీపట్నం పరిధిలోని గిలకలదిండి ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి పనుల పురోగతిని ఈరోజు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. కరోనా మహమ్మారి కాలంలో అన్ని రంగాల మాదిరిగానే మత్స్య పరిశ్రమ సైతం ఒడిదుడుకులకు లోనయిందని, ఐనప్పటికీ ఆత్మా నిర్భర్ భారత్ లో భాగంగా దేశం లో ఎన్నడూ లేని విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్ని రంగాలకూ 20,000 వేల కోట్ల నిధిని కేటాయించారని మంత్రి తెలిపారు.

ఎగుమతుల్లో వృద్ధికి అవకాశం ఉన్న ప్రధాన రంగాలలో మత్స్య రంగం ఒకటి, ప్ర

# కుల, మత భేదం లేకుండా మానవాళికి సేవ చేయాలి

**-జమియతుల్ హుఫ్ఫాజ్ అధ్యక్షుడు సదర్**
**ఖాజీ హాఫిజ్ మన్ఖబత్ శాఖాన్ పిలుపు**

కరీంనగర్ , ఏప్రిల్ 30:(నేటినిజం ప్రతినిధి): కుల, మత బేధం లేకుండా ప్రతి ముస్లిం సమాజ సేవ చేయాలని, ప్రతి ధర్మాన్ని గౌరవించాలని, పరమత సహనం పాటించాలని జమియతుల్ హుఫ్ఫాజ్ జిల్లా అధ్యక్షుడు హాఫిజ్ మన్ఖబత్ శాఖాన్ పిలుపునిచ్చారు. శనివారం నాకా చౌరస్తాలో జమియతుల్ హుఫ్ఫాజ్ కార్యాలయంలో నెలవారీ సమావేశం సదర్ ఖాజీ అధ్యక్షతన జరిగింది. రంజాన్ పండుగ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లోని మస్జిద్ లలో పని చేస్తున్న ఇమామ్ మత గురువుల కుటుంబ సభ్యులకు అరటి పండ్లు, బట్టలు, మస్జిద్ లలో జానిమాజ్లు, ముసళ్లలు, ఈద్ ప్యాక్ పండుగ సామగ్రితో పాటు 500 రూపాయల నగదును పంపిణీ చేశారు. ఈసమావేశాన్ని ఉద్దేశించి దారుల్ ఖైర్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ అబ్దుల్ ఖుద్దుస్ మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్నవారికి.. మానవాళికి సేవ చేయడం ఇస్లాం ధర్మంలోని ముఖ్యమైన బోధనలలో భాగమని, పేదలకు సహాయం చేయడం, నిస్సహాయులకు సహాయం చేయడం, ఆపదలో ఉన్నవారి కష్టాలను దూరం చేయడం.. ఇదొక గొప్ప ఆరాధన అన్నారు. మహనీయ ప్రవక్త (స) జీవితాన్ని సమీక్షించడం ద్వారా మానవాళికి సేవ చేయడం.. ప్రజలకు ఉపశమనం కలిగించడం ఆయన జీవిత ప్రధాన కర్తవ్యమని తెలియజేస్తుందని, ఈ గొప్ప పనిలో మనం కూడా నిమగ్నమై ఉండాలని అన్నారు.. ప్రస్తుత పరిస్థితుల్లో సమాజంలోని అన్ని ధర్మాల వారితో సత్సంబంధాలు మెరుగయ్యేందుకు ప్రయత్నించాలన్నారు. సమాజహితం కోసం పాటు పడలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మస్జిద్ లలో పని చేస్తున్న ఇమామ్ లు ఇస్లామీయ పద్ధతులు ఆచరణలో అమలులో ముందు ఉండాలని, ఉలేమాలు, ఇమామ్ లు సమాజానికి అద్దంలాంటి వారన్నారు. తద్వారా సమాజానికి దిశానిర్దేశం చేయొచ్చన్నారు. ఈకార్యక్రమంలో జమియతుల్ హుఫ్ఫాజ్ ఉపాధ్యక్షుడు హఫీజ్ జియఉల్లాహ్ ఖాన్, కార్యదర్శి వసిముద్దీన్, హాఫిజ్ సాధిఖ్ అలీ, హాఫిజ్ రిజ్వాన్, ముఫ్తి షాదబ్ తఖీ, దారుల్ ఖైర్ సంస్థ సభ్యులు మహమ్మద్ వసియుద్దీన్, అహ్మద్ ఉమర్, అహ్మద్ బిన్ సులేమాన్, నజీబ్, అజీమ్ ఖాన్, అడ్వకేట్ షబ్బీర్, గ్రామీణ ఇమామ్ లు పాల్గొన్నారు.

# యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**-జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**
**-క్రికెట్ ఉచిత శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన ఎస్పీ**

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 30:(నేటినిజం ప్రతినిధి):సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో క్రికెట్ క్లబ్ ఆఫ్ సిరిసిల్ల వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి కాల ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాన్ని ఎస్పీ రాహుల్ హెగ్డే శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ యువత ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఎక్కువగా చదువు మొబైల్ పైనే మక్కువ చూపుతున్నారని, వాటితో పాటు శారీరకంగా ఆటలు ఆడిన అప్పుడే వారి మేధస్సు సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. ఒక స్పోర్ట్స్ ప్లేయర్ అంటే టీం స్పిరిట్ తో పాటు తెలివితేటలతో గెలుపు దిశగా తీసుకువెళ్లి అవగాహన ఉంటుందన్నారు. ఆధునిక హంగులతో పట్టణపరిధిలో మంత్రి కేటీఆర్ సూచనల మేరకు మినీ స్టేడియం నిర్మించి త్వరలో క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకరవడం జరుగుతుంది అని అన్నారు. అలాగే నూతనంగా నిర్మిస్తున్న జిల్లా పోలీస్ కార్యాలయం దగ్గర అన్ని వేళలో అన్ని రకాల ఆటలు ఆడుకునే విధంగా ఇండోర్ స్టేడియం నిర్మించనున్నారని అన్నారు. దీనిని అందరు సద్వినియోగం చేసుకొని విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. అదేవిధంగా క్రికెట్ ఆడే టప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు.

రోడ్డు భద్రత విషయంలో వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ వాడాలని యువతకు సూచించారు. అనంతరం క్రీడాకారులకు జెర్సీలు,క్రికెట్ బ్యాట్లు అందజేశారు.

ఈ కార్యక్రమంలో సెస్ చైర్మన్ గూడూరి ప్రవీణ్ ,జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగారెడ్డి, జిందం చక్రపాణి,సిఐ అనిల్ కుమార్,ఆర్ఐ రజినీకాంత్, కుమార స్వామి, కౌన్సిలర్లు ,క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# చిప్ రూపకల్పన, తయారీ రంగం పురోగతికి కట్టుబడి ఉన్నాం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: సెమీకండక్టర్ల వ్యవస్థకు సంబంధించి ప్రపంచ స్థాయి సమావేశంగా పేర్కొనదగిన సెమీకాన్ ఇండియా సమ్మేళనం-2022ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు. కంప్యూటర్లు, స్మార్టు ఫోన్లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీలో, చిప్.ల రూపకల్పనలో, టెలికమ్యూనికేషన్ రంగంలో విరివిగా ఉపయోగపడే సెమీకండక్టర్లపై ఈ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నారు. సెమీ కండక్టర్ల తయారీకి ప్రస్తుతం అందుబాటులో ఉన్న సామర్థ్యాలను ప్రదర్శించేందుకు, ఇందుకు సంబంధించిన భాగస్వామ్య వర్గాల ప్రతినిధులను ఒకచోట కలిపేందుకు, ఈ రంగంలో ప్రపంచంలో అందుబాటులో ఉన్న ఉత్తమ విధానాలపై చర్చించేందుకు, ఆవిష్కరణలపై ఆలోచనలను పంచుకునేందుకు ఈ సదస్సును రూపొందించారు. భారతదేశపు సెమీ కండక్టర్ల తయారీ వ్యవస్థకు ప్రేరణ, ప్రోత్సాహం కలిగించే లక్ష్యంతో ఈ ఫ్లాగ్ షిప్ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. కర్ణాటక రాజధాని బెంగుళూరు నగరంలో 2022 ఏప్రిల్ 29న మొదలైన ఈ సదస్సు మే నెల 1వరకూ జరుగుతుంది.

సదస్సు ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, సెమీకండక్టర్లు ప్రపంచంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. "భారతదేశంలో ఉన్న వినియోగదారుల, నైపుణ్యం కలిగిన ఇంజినీరింగ్ సిబ్బంది సంఖ్య దృష్ట్యా పరిశీలించినపుడు, సెమీకండక్టర్ల రంగంలో దేశం ప్రభావవంతమైన పాత్రను పోషించే అవకాశం కనిపిస్తోంది. ఈ రంగంలో సామర్థ్యాలకు అవకాశాల గురించి మన ప్రభుత్వానికి అవగాహన ఉంది. ఎలక్ట్రానిక్ చిప్ నమూనా రూపకల్పన, తయారీ వ్యవస్థను వృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఎంతో కట్టుబడి ఉంది. అత్యున్నత సాంకేతికత, అత్యున్నత నాణ్యత, అత్యున్నత విశ్వసనీయత- తదితర సూత్రాల ప్రాతిపదికపై ఈ సెమీకండక్టర్ల వ్యవస్థ ఏర్పాటుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. డిజిటలీకరణ ప్రక్రియను అనుసరించిన పద్ధతిని బట్టే డిజిటల్ వ్యవస్థపై మన అవగాహనా ధోరణిని ఎవరైనా అర్థం చేసుకోవచ్చు. ఈ రోజున చెల్లింపులకు కావలసిన ప్రభావవంతమైన మౌలిక వ్యవస్థగా యు.పి.ఐ. నిలిచింది. ప్రభుత్వ పరిపాలనా ప్రక్రియా రూపాలన్నింటినీ పరవర్తన చెందించేందుకు మనం డిజిట్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నాం. ఆరోగ్య, సంక్షేమ రంగాలనుంచి సాధికారత వరకూ అన్ని జీవన రంగాల్లోనూ ఈ పరిజ్ఞానాన్ని విరివిగా వాడుతున్నాం. ఈ నేపథ్యంలో ప్రభుత్వాన్ని, పారిశ్రామిక రంగాన్ని పరస్పరం మరింత చేరువ చేసేందుకు ఈ సదస్సు ఒక ముందడుగు, సాంకేతిక పరిజ్ఞానపు తదుపరి విప్లవంలో భారతదేశం అగ్రగామిగా నిలిచేలా చేసేందుకు అవసరమైన ఆలోచనలపై చర్చింది, తగిన విధానాలను రూపొందించేందుకు ఈ సదస్సును ఏర్పాటు చేశాం. ఈ తరుణంలో సులభతర వాణిజ్యం, సాధికారతా విధానాలు, పోస్టల్ జీవిత బీమా తదితర పథకాలకు ఆర్థికపరంగా మద్దతు ఇచ్చేందుకు మేం కట్టుబడి ఉన్నాం. అలాగే, ఈ రంగానికి దేశంవ్యాప్తంగా, అంతర్జాతీయంగా అవసరమైన ప్రతిభను అందించేందుకు వీలుగా యువతకు నైపుణ్యాలు, తగిన శిక్షణ కల్పించేందుకు కట్టుబడి ఉన్నాం.

భారతదేశంపు సెమీ కండక్టర్ల తయారీ పథకం కోసం 10 బిలియన్ల అమెరికన్ డాలర్లను మేం కేటాయించాం. దేశంలో చైతన్యవంతమైన సెమీ కండక్టర్ల సానుకూల వ్యవస్థను ఏర్పాటు చేసి, భవితవైపుగా భారతదేశాన్ని నడిపించేందుకు సిద్ధంగా ఉన్నాం."

ప్రభుత్వం చేపట్టిన మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర భారత్ వంటి పథకాలతో ఈ సదస్సు మమేకమైంది. భారతదేశపు సెమీకండక్టర్ల పథానికి (ఐ.ఎస్.ఎం.కు) ప్రారంభ వేదికగా ఈ సదస్సు ఉపయోగపడబోతోంది. సెమీ కండక్టర్ల రంగంలో అగ్రరాజ్యంగా రూపుదిద్దుకోవాలన్న భారతదేశం ఆకాంక్షలను సాకారం చేసేందుకు సెమీ కండక్టర్ల రంగంలోని క్రియాశీలకమైన మేధావులందరినీ ఈ సదస్సు ద్వారా ఒక తాటిమీదకు తెచ్చారు. మూడు రోజులపాటు జరిగే ఈ సదస్సు, భారతదేశపు సెమీకండక్టర్ల తయారీ వ్యూహానికి మరింత ఊపు తీసుకురానుంది. పరిశ్రమ ప్రగతి, కార్యాచరణపై భవిష్య ప్రణాళిక ఈ సదస్సులోనే రూపుదిద్దుకోనుంది.

సదస్సులో కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, రైల్వే, కమ్యూనికేషన్ల మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ, భారతదేశం ప్రతిభావంతమైన సిబ్బందిని, ప్రపంచ వ్యాప్తంగా విశ్వసనీయమైన సిబ్బందిని కలిగి ఉండటమే దేశం ప్రత్యేకతగా చెప్పవచ్చని అన్నారు. "ఎలక్ట్రానిక్ చిప్ రూపకల్పన, తయారీ రంగాల్లో భారతదేశాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు శరవేగంగా కృషి జరుగుతోంది. జాగరూకతతో కూడిన ప్రణాళిక, భాగస్వామ్య వర్గాల సమీకృత కృషి వంటివి మా కలల సాకారానికి తోడ్పడుతున్నాయి. ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ల పరిశ్రమకు ప్రపంచస్థాయి కేంద్రంగా భారతదేశాన్ని రూపుదిద్దేందుకు భాగస్వామ్య వర్గాలు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తూ వస్తున్నాయి. సెమీ కండక్టర్ల పరిశ్రమకోసం సుశిక్షులైన 85వేలమంది సిబ్బందిని సృష్టించేందుకు వీలు కలిగించే పాత్యాంశాల రూపకల్పన కోసం వివిధ విద్యాసంస్థలతో, ప్రపంచ స్థాయి సంస్థలతో మేం కలసి పనిచేస్తున్నాం. సెమీ కండక్టర్ల రంగం దీర్ఘకాల వృద్ధియే లక్ష్యంగా ఇకపై కూడా పరిశ్రమ వర్గాలతో మరింత సన్నిహితంగా పనిచేయగలమని మేం పునరుద్ఘాటిస్తున్నాం." అని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు.

కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ శాఖ సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఇటీవలి కాలంలో ప్రపంచం యావత్తు అత్యంత ప్రతికూల పరిస్థితులను, గడ్డుకాలాన్ని ఎదుర్కోవలసి వచ్చిందని అన్నారు. "వైరస్ మహమ్మారి వ్యాప్తి నేపథ్యంలో దేశవ్యాప్తంగా విధించిన లాక్ డౌన్ ఆంక్షలతో భారతదేశానికి 150 బిలియన్లనుంచి 2000 బిలియన్ డాలర్లవరకూ ఆర్థిక నష్టం వాటిల్లింది. అయినా, ఆర్థికంగా ఎన్ని విఘాతాలు ఎదురైనా మనం తిరిగి బలంపుంజుకున్నాం. సువిశాల విస్తీర్ణం, భారీ జనాభా కారణంగా, భారతదేశం ప్రతికూల పరిస్థితిని గట్టిగా ప్రతిఘటించింది. ప్రత్యేకించి వ్యాక్సినేషన్ కార్యక్రమంలో ఎంతో ముందంజ వేసింది. పౌరులకు ఆరోగ్యరక్షణ, ఆర్థిక మద్దతు, సంక్షేమ పథకాల అమలులో ఎంతో పురోగమించింది. బృహత్తరమైన ఈ కార్యక్రమ సాధనలో ప్రభావవంతమైన పరిపాలనా ప్రక్రియ, పటిష్టమైన విధానాలు కీలకపాత్ర పోషించాయి.

వైరస్ మహమ్మారి విస్తృతి నేపథ్యంలో డిజిటలీకరణను అతివేగంగా చేపట్టవలసిన ఆవశ్యకతను మేం ఎప్పటికప్పుడు అవగాహన చేసుకుంటూనే వచ్చాం. ఈ వైపరీత్యాన్ని ఎదుర్కొనడంలో మేం ప్రదర్శించిన ప్రతిఘటనను ప్రపంచం యావత్తూ అభినందించింది. ఈ రోజున, మా సాంకేతిక పరిజ్ఞాన ప్రతిభ ఎంత గొప్పదో ప్రపంచమే గుర్తించింది. మా స్టార్టప్ వ్యవస్థలో ఎన్నో భారీ స్థాయి స్టార్టప్ కంపెనీలు రూపుదిద్దుకోవడమే ఇందుకు నిదర్శనంగా నిలిచింది. సెమీ కండక్టర్ల రూపకల్పన, తయారీ రంగం మా తదుపరి అభివృద్ధిలో ఎంతో కీలకమైన దశగా చెప్పవచ్చు. ఈ అభివృద్ధికి ప్రేరణ కలిగించే లక్ష్యంతో మేం ఎంతో ప్రణాళికబద్ధమైన రోడ్ మ్యాప్.ను అమలు చేస్తున్నాం. సానుకూల విధానాలు, పరిశ్రమతో సహకారం, సమీకృత కృషి వంటివి ఇందుకు దోహదపడ్డాయి. మనం కలసికట్టుగా కృషి చేస్తే, సాంకేతిక పరిజ్ఞాన రంగంలో దేశాన్ని అగ్రగామిగా నిలపాలన్న ప్రధానమంత్రి కలలను సాకారం చేయవచ్చు. సబ్ కా సాత్, సబ్ కా ప్రయాస్ నినాదం స్ఫూర్తితో ప్రధాని కలలను సాకారం చేయగలం." అని అన్నారు.

సదస్సు ప్రారంభోత్సవానికి పారిశ్రామిక వర్గంనుంచి పెద్దసంఖ్యలో ప్రతినిధులు హాజరయ్యారు. దేశ విదేశాల్లోని ప్రముఖ సంస్థల ప్రతినిధులు ప్రారంభోత్సవంలో పాలుపంచుకున్నారు. దేశాన్ని సెమీ కండక్టర్ల తయారీ కేంద్రంగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వం ప్రదర్శించిన దార్శనికతను, తీసుకున్న చర్యలను పారిశ్రామిక వర్గ ప్రతినిధులంతా అభినందించారు.

మైక్రాన్ టెక్నాలజీ సంస్థ ప్రెసిడెంట్, ముఖ్య కార్యనిర్వహణాధికారి (సి.ఇ.ఒ.) సంజయ్ మెహ్రోత్రా మాట్లాడుతూ, స్వావలంబన లక్ష్యంగా ఆత్మనిర్భర భారత్ సాధనలో సెమీ కండక్టర్ల రంగం పాత్ర చాలా ముఖ్యమైనదని అన్నారు. పారిశ్రామిక వర్గం, విద్యా సంస్థలు, ప్రభుత్వం కలసికట్టుగా కృషిచేసినపుడే ఈ లక్ష్యం సాధ్యమవుతుందని అన్నారు.

ఇంటెల్ ఫౌండ్రీ సర్వీసెస్ సంస్థ ప్రెసిడెంట్ రణధీర్ ఠాకూర్ సదస్సులో ప్రధాన ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వదేశీ సెమీ కండక్టర్ల రంగం నిర్వహించే కీలక పాత్రను పునరుద్ఘాటించారు. దేశ ఆర్థిక ప్రగతి, ఆర్థిక భద్రత కోసం ఈ రంగం తన కృషిని కొనసాగిస్తుందని అన్నారు. సెమీకండక్టర్లు అనేవి ఈ డిజిటల్ యుగాన్ని నడిపించే కొత్త ఇంధనం వంటివని అన్నారు. స్వదేశీ ఇంక్యుబేటర్లకు ప్రోత్సహం ఇవ్వడం, ప్రపంచ స్థాయి సంస్థలకు దేశంలో పెట్టుబడులకు అవకాశం ఇవ్వడం తదితర చర్యలతో దేశంలో రానున్న రోజుల్లో సాంకేతిక పరిజ్ఞాన రంగం మరింత ప్రగతిని సాధించే సూచనలున్నాయని.అన్నారు. టెంటోరెంట్స్ సంస్థ సి.ఇ.ఒ. జిమ్ కెల్లర్ మాట్లాడుతూ, మన దైనందిన జీవితంలో విస్తరించిన సెమీకండక్టర్ల విస్తృత స్వభావాన్ని ప్రస్తావించారు. వినియోగదారుల సంఖ్య, సమాచార పరిమాణం అత్యంత వేగంగా పెరుగుతున్నందున సెమీకండక్టర్ల వ్యవస్థ అవసరం క్రమంగా పెరుగతూ వస్తుందన్నారు.

ఈ సమ్మేళనం సందర్భంగా పారిశ్రామిక రంగంతో తన భాగస్వామ్యాన్ని ప్రభుత్వం మరింత బలోపేతం చేసుకుంది. కలలను సాకారం చేసుకునేందుకు, లక్ష్యాలను వాస్తవాలుగా మార్చుకునేందుకు భాగస్వామ్య వర్గాలతో కలసి పనిచేసేందుకు తాము చిత్తశుద్ధితో ఉన్నామని ఈ సమావేశంలో ప్రభుత్వం స్పష్టం చేసింది. సదస్సు నేపథ్యంలో ఈ దిగువన పేర్కొన్న అవగాహనా ఒప్పందాలను (ఎం.ఒ.యు.లను) కుదుర్చుకున్నారు:భారతదేశంలో సెమీకండక్టర్ల వ్యవస్థను ప్రోత్సహించేందుకు సెమీ (ఎన్.ఇ.ఎం.ఐ.), ఎల్సినా (ఇ.సి.ఎల్.ఐ.ఎన్.ఎ.) మధ్య అవగాహనా ఒప్పందం.

సెమీ కండక్టర్లలో భాగస్వామ్యం కోసం సి-డాక్ (సి.డి.ఎ.సి.) క్వాల్ కామ్ మధ్య అవగాహనా ఒప్పందం. పోస్టల్ జీవిత బీమా (పి.ఎల్.ఐ.) పథకానికి అనుగుణంగా సెమీకండక్టర్ల నమూనా రూపకల్పనకు సంబంధించిన స్టార్టప్ కంపెనీలను ఏర్పాటు చేయడం లక్ష్యం అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఎ.ఐ.సి.టి.ఇ.), సెమీ (ఎన్.ఇ.ఎం.ఐ.), ఐఎన్.ఎం. మధ్య అవగాహనా ఒప్పందం. సెమీకండక్టర్ల రంగంలో సాంకేతిక పరిజ్ఞాన సిబ్బందికి శిక్షణ, నైపుణ్యాలను అందించడం లక్ష్యం.

ఈ సదస్సు సందర్భంగా "సెమీకండక్టర్ తయారీ సరఫరా వ్యవస్థ ? ప్రపంచ మార్కెట్లో భారతదేశానికి అవకాశాలు" అన్న అంశంపై ఇండియా ఎలక్ట్రానిక్స్ అండ్ సెమీకండక్టర్ అసోసియేషన్ (ఐ.ఇ.ఎస్.ఎ.)ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ రూపకల్పన, తయారీకి ప్రపంచ స్థాయి కేంద్రంగా భారతదేశాన్ని తయారుచేయాలన్న లక్ష్యాన్ని మరింత క్రియాశీలం చేసేందుకు ఈ సదసస్సును ఒక ప్రయోగ వేదికగా రూపొందించారు. సదస్సు తొలి రోజున సెమీ ప్రెసిడెంట్, సి.ఇ.ఒ. అజిత్ మనోచా ప్రసంగించారు. మిలియన్ల సంఖ్యలో తయారయ్యే ఎలక్ట్రానిక్స్ చిప్స్.ను బిలియన్ల సంఖ్యలోకి పెంచడంలో భారతదేశం పురోగతిని గురించి మనోచా ప్రస్తావించారు.

ఈ సదస్సు సందర్భంగా భారతదేశానికి ఐదు ప్రపంచ స్థాయి భారీ సెమీ కండక్టర్ల నుంచి పెట్టుబడుల ప్రతిపాదనలు అందాయి. దేశంలో సెమీకండక్టర్ల ఫ్యాబ్ సంస్థలను ఏర్పాటుకు సంబంధించి ఈ ప్రతిపాదనలు అందాయి. వినియోగ వస్తువులు, ఆటోమోటివ్ పరికరాలు, పర్సనల్ ఎలక్ట్రానిక్స్ తో సహా విభిన్న రకాలైన ఉత్పత్తుల్లో వాడే చిప్.ల తయారీకి సంబంధించి ఈ పెట్టుబడి ప్రతిపాదనలు మన దేశానికి అందాయి. ఇప్పటివరకూ గ్రీన్ ఫీల్డ్ సెమీ కండక్టర్ చిప్ తయారీ విభాగానికి సంబంధించి 20.5 బిలియన్ డాలర్ల మేరకు ప్రతిపాదనలు అందాయి.

భారతదేశంలో దాదాపు రూ. 1,800కోట్ల మేర పెట్టుబడులు పెట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నట్టు ప్రముఖ ఇంజనీరింగ్ సొల్యూషన్స్, సెమీకండక్టర్ పరికరాల తయారీ సంస్థ అయిన అప్లయిడ్ మెటీరియల్స్ ప్రకటన చేసింది. ఇందుకు సంబంధించి తయారీ యూనిట్.ను ఏర్పాటు చేసేందుకు ఈ కంపెనీ ఇప్పటికే బెంగుళూరులో స్థలాన్ని కూడా సేకరించింది.

భవిష్యత్తుకోసం సెమీకండక్టర్ల తయారీ సామర్థ్యాన్ని పెంపొందించుకునే దిశగా భారతదేశానికి గల సామర్థ్యం, పురోగమనం- అనే అంశంపై జరిగిన ప్యానెల్ చర్చా గోష్ఠిలో ప్రముఖ పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు పాలుపంచుకున్నారు. బరుణ్ దత్తా (ఐ.ఎం.ఇ.సి.), ఎరెజ్ ఇంబెర్మన్ (టవర్ సెమీకండక్టర్స్), రాజ్ కుమార్ (ఐ.జి.ఎస్.ఎస్. వెంచర్స్) రాజేశ్ నాయర్ (గ్లోబల్ ఫౌండ్రీస్) తదితరులు ఈ చర్చాగోష్ఠిలో పాల్గొన్నారు. సెమీ కండక్టర్ల రంగం ప్రగతిలో తదుపరి దశను చేరుకునేందుకు అవసరమైన సమీకృత కృషి గురించి చర్చలో పాల్గొన్న ప్రతినిధులంతా ప్రధానంగా ప్రస్తావించారు. భారీ స్థాయిలో ఇంజినీరింగ్ ప్రతిభకు అవకాశాలు కల్పించేందుకు తగిన ఆకర్షణీయ వాతావరణాన్ని ఏర్పాటు చేయడం, తద్వారా దేశంలో ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ల వ్యవస్థ ప్రగతికి తోడ్పడం వంటి అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ఈ సదస్సు సందర్భంగా ముఖ్యమైన చిప్, మైక్రో ప్రాసెసర్ తయారీ దార్లు, సాంకేతిక పరిజ్ఞాన సంస్థలు, నూతన యుగపు టెక్నాలజీ స్టార్టప్ కంపెనీల భాగస్వామ్యంతో ఒక ప్రదర్శనను (ఎగ్జిబిషన్.ను) కూడా నిర్వహించారు. -సెమీ కండక్టర్ల రంగంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న సామర్థ్యం, కొత్త ఆవిష్కరణలకు భవిష్యత్తులో అవకాశం- అన్న అంశంపై ఈ ఎగ్జిబిషన్ లో దృష్టిని కేంద్రీకరించారు.

# ఫార్మాస్యూటికల్ పరిశ్రమలో సుప్రసిద్ధమైన గుఫిక్ బయోసైన్సెస్ లిమిటెడ్ (గుఫిక్)

హైదరాబాద్, ఏప్రిల్ 30:ఫార్మాస్యూటికల్ పరిశ్రమలో సుప్రసిద్ధమైన గుఫిక్ బయోసైన్సెస్ లిమిటెడ్ (గుఫిక్) తమ కార్యకలాపాలు ప్రారంభించిన నాటి నుంచి వినూత్నమైన, పరిశోధనాధారిత ఫార్మాస్యూటికల్ ఉత్పత్తులను తీర్చిదిద్దడంలో ముందుంది. తొలిసారిగా చెప్పబడే ఎన్నో ఔషదాల రూపకల్పనలో ఖ్యాతి గడించిన సంస్థ తమ కీరి ?తకిరీటంలో మరో కలికితురాయిని జోడించుకుంటూ ఇటీవలనే సెంట్రల్ లైసెన్సింగ్ అప్రూవింగ్ అథారిటీ, సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (సీడీఎస్సీఓ) నుంచి ఇసావుకొనాజోనియం సల్ఫేట్ ఏపీఐ మరియు ఇంజెక్షన్ 200ఎంజీ వయల్ కోసం ఫినీష్డ్ ఫార్ములేషన్ ఇసావుకొనజోల్ తయారీ, అమ్మకం, పంపిణీ కోసం అనుమతులు పొందింది. మ్యుకోర్మైకోసిస్ మరియ అస్పెర్గిల్లోసిస్ చికిత్స కోసం 18 సంవత్సరాలు దాటిన వ్యక్తులకు వినియోగించడానికి సూచించడమైనది.

కోవిడ్?19 సమయంలో ఫంగల్ ఇన్ఫెక్షన్లు అయినటువంటి అస్పెర్గిల్లోసిస్ మరియు మ్యుకోర్మైకోసిస్ తో బాధపడుతున్న రోగులకు చికిత్సనందించడంలో తోడ్పడనున్న గుఫిక్ బయోసైన్సెస్ ఇసావుకొనజోల్

గుఫిక్ బయోసైన్సెస్ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ వై నగేష్ మాట్లాడుతూ "ఇసావుకోనజోల్ అనేది ట్రయాజోల్ తరగతికి చెందిన యాంటీ ఫంగల్ డ్రగ్. దీనిని ఇప్పటికే యుస్ ?ఎఫ్‌డీఏ మరియు యూరోపియన్ మెడిసన్స్ ఏజెన్సీలు అనుమతించాయి. గత కొన్ని దశాబ్దాలుగా ఫంగల్ ఇన్ఫెక్షన్లు పెరుగుతున్నాయి. కోవిడ్?19 కాలంలో మ్యుకోర్మైకోసిస్ కేసులు గణనీయంగా పెరిగాయి. అలాంటి వారికి ఇసావుకొనజోల్ ఓ వరంలా నిలుస్తుంది" అని అన్నారు.

మెడికల్ ఎఫైర్స్ జనరల్ మేనేజర్ డాక్టర్ ఆదర్శ్ శెట్టి మాట్లాడుతూ "కోవిడ్ ?19 ద్వితీయ వేవ్ భారతదేశంలో భయంకరమైన అనుభవాలను మిగిల్చింది. కోవిడ్?19 రోగులలో మ్యుకోర్మైకోసిస్ లేదా బ్లాక్ ఫంగస్ వ్యాధి అతిపెద్ద సవాల్‌గా నిలిచింది. ఈ వ్యాధి చికిత్సకు పరిమిత ఔషధాలు మాత్రమే ఉన్నాయి. ఈ తరహా రోగులకు ప్రాణ రక్షణగా ఇసావుకొనజోల్ వచ్చింది" అని అన్నారు.

ఆయనే మాట్లాడుతూ "మ్యుకోర్మైకోసిస్ లేదా అస్పెర్గిల్లోసిస్ సాధారణంగా రోగ నిరోధక శక్తి తగ్గిన వ్యక్తులు లేదా అనారోగ్యంతో బాధపడిన వ్యక్తులకు వస్తుంటాయి. ఈ రెండు వ్యాధులూ ప్రాణాంతికమైనవి. దాదాపు 90% మంది మరణించేందుకు అవకాశాలున్నాయి. అంతర్జాతీయంగా పోలిస్తే భారతదేశంలో ఇది 70 రెట్లు అధికం. మధుమేహం అనేది అతి సాధారణ రిస్క్ ఫ్యాక్టర్‌గా నిలుస్తుంటుంది. దీనితో పాటుగా అవయవ మార్పిడి రోగులలో కూడా ఇది కనిపిస్తుంది" అని అన్నారు.

# ధాన్యం సేకరణ వేగవంతం చేయాలి..!-అదనపు కలెక్టర్ వీరారెడ్డి

సంగారెడ్డి,ఏప్రిల్ 30(నేటి నిజం ప్రతినిధి) శనివారం ఆయన టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం సేకరణ పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కడా కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు కేంద్రాలకు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం జరిగేలా చూడాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని నదుపాయాలు ఉండేలా చూడాలన్నారు.

ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలకు లోబడి ధాన్యం కొనుగోలు చేయాలని, సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని, ధాన్యం లోడ్ ను మిల్లర్ల నిర్ణీత సమయంలోగా దించుకునేలా పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. సత్వర చెల్లింపుల కోసం ధాన్యం కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. ధాన్యం సేకరణ, మిల్లులకు తరలించే విషయం లో సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు.

అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యం తడవకుండా రైతులను జాగృతం చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడవకుండా నరివడునన్ని టార్పాలిన్ కవర్లు సమకూర్చుకోవాలని ఆదేశించారు.

జిల్లాలో ఇప్పటివరకు 42 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, రైతుల నుండి 49 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని ఆయన పేర్కొన్నారు. మిగిలిన కొనుగోలు కేంద్రాలు మే న